జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 101 విశాఖపట్నం సోమవారం 04 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

## తుఫానుపై సమీక్షలో సీఎం జగన్

అమరావతి : మిచౌంగ్ తుపాను నేపథ్యంలో తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు. తుఫాను దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం వైఎస్ జగన్ మరోమారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆహారం, తాగునీరు, మందుల సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తుఫాను వల్ల విద్యుత్, రవాణా, సమాచార, కమ్యూనికేషన్ల వ్యవస్థ దెబ్బతింటే యుద్ధప్రాతిపదికిన వాటిని పునరుద్ధరించేందుకు అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ ఆయా విభాగాలను ఆదేశించారు. తుఫాను పరిస్థితులు చేపడుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు తనకు



నివేదించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో సోమవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా మరోమారు సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పొలాల్లో, కలాల్లో ఉన్న ధాన్యం తడిపోకుండా పౌరసరఫరాలశాఖకు చెందిన అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. ధాన్యం తడిసిపోకుండా వెంటనే మిల్లులు లేదా భద్రతమైన ప్రాంతాలకు వాటిని తరలించే బాధ్యతను తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు. తేమ లాంటి సాంకేతిక అంశాలను పక్కనపెట్టి రైతుల వద్దనున్న ధాన్యాన్ని వెంటనే ప్రొక్యూర్ చేసి, ఆ ధాన్యాన్ని భద్రమైన ప్రాంతాలకు తరలించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనిపై పురోగతిని వెంటనే తనకు తెలియజేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. మరోవైపు తుఫాను కారణంగా భారీవర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున జలవనరులశాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో భారీవర్షాలు కారణంగా వచ్చే పరిస్థితులను ఎదుర్కోవడానికి అప్రమత్తంగా ఉండాలని, తుఫాను అనంతరం యుద్ధప్రాతిపదికన ఆయా గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం సంబంధిత అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు(119)

| పార్టీలు | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| బీఆర్ఎస్ | 00 | 39 |
| కాంగ్రెస్ | 00 | 64 |
| బీజేపీ | 00 | 08 |
| ఎంఐఎం | 00 | 07 |
| ఇతరులు | 00 | 01 |

# తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు

## తెలంగాణ ఓటర్లను ఆకట్టుకున్న కాంగ్రెస్ హామీలు..


హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ఇచ్చింది తామే అనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది నుంచి చెప్పుకుంటున్నప్పటికీ ప్రజలు మాత్రం ఆ క్రెడిట్‌ను కేసీఆర్‌కే ఇచ్చారు. తొలి రెండు సార్లూ కేసీఆర్‌నే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టారు. మూడోసారి కూడా కేసీఆర్‌దే అధికారం అని అందరూ భావించారు. కొద్ది నెలల క్రితం జరిగిన మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు . అలాంటి స్థితి నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకునే వరకు కాంగ్రెస్ పుంజుకున్న తీరు అత్యద్భుతం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం సాధించడం వెనుక ఆ పార్టీ ఇచ్చిన పలు హామీలు కూడా కారణం అని చెప్పక తప్పదు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు వెనుక కూడా ఇలాంటి హామీలదే కీలక పాత్ర. అదే ఫార్ములాను కాంగ్రెస్ నేతలు ఇక్కడ కూడా అనుసరించారు. ప్రజల్లో అసంతృప్తి ఉన్న అంశాలను గమనించి వాటి ఆధారంగా హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఆకట్టుకుంది. ప్రతినెల మహిళలకు రూ.2500, రూ.500 కే వంట గ్యాస్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం మొదలైనవి మహిళలను ఆకట్టుకున్నాయి.



## నేడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం, ప్రభుత్వం ఏర్పాటు సోమవారం ఉంటుందని పార్టీ అధికార వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. కాగా ఆదివారం రాత్రి సీఎల్పీ సమావేశం జరిగే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణలో మొత్తం 119 స్థానాలు ఉండగా.. ప్రభుత్వం ఏర్పాటుకు 60 స్థానాలు అవసరం. ఇప్పటికే గెలుపొందిన ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హెూటల్‌కు చేరుకుంటున్నారు. మరో వైపు పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను ఏఐసీసీ పరిశీలకులు సేకరించనున్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిశీలకులు అధిష్ఠానానికి పంపిన తర్వాత సీఎం అభ్యర్థి ఎంపికపై నిర్ణయం తీసుకునే అవకాశముంది.



## ఈ నెల 6న ఇండియా కూటమి సమావేశం

ఢిల్లీ: ఈ నెల 6న ఇండియా కూటమి సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే.. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్‌లను సమావేశంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాక జరగబోతున్న

(మిగతా 2లో..)

## సింహాచలం దేవస్థానంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు



విశాఖ : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విశాఖ జిల్లాలో పర్యటించారు. విశాఖలోని సింహాచలం దేవస్థానాన్ని చంద్రబాబు నాయుడు సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చంద్రబాబు నాయుడు దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు నాయుడు సింహాచలం అప్పనస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు వరాహ లక్ష్మీనరసింహ స్వామి అని చంద్రబాబు నాయుడు అన్నారు. కష్టాల్లో ఉన్నవారిని.. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వరాహ లక్ష్మీనరసింహ స్వామిని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు.

# కృష్ణాజలాల వివాదంపై 6న కీలక సమావేశం




న్యూఢిల్లీ బ్యూరో : కృష్ణాజలాల వివాదంపై చర్చించేందుకు ఆరవ తేది ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కేంద్ర జలవనరుల శాఖ నిర్ణయించింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరుకావాలని ఆదేశించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇప్పటికే కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో శుక్రవారం రాత్రికే ప్రాజెక్టు వద్దకు చేరుకున్న సిఆర్‌పిఎఫ్ దళాలు, శనివారం డ్యామ్ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి. ఆరవ తేది నిర్వహించనున్న సమావేశంలో కృష్ణా జలాల వివాదం, సాగర్, శ్రీశైలం డ్యామ్‌ల నిర్వహణ కృష్ణా నదీజలాల యాజమాన్య బోర్డుకు అప్పగించడం తదితరఅంశాలపై చర్చించనున్నారు. శనివారం నాడు కూడా ఇవే అంశాలపై రెండు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. దాదాపు గంటపాటు జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మినహా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్నికలు జరగడం, కౌంటింగ్ ఏర్పాట్లలో అధికారయంత్రాంగం నిమగ్నం కావడం తదితర కారణాల రీత్యా ఐదవ తేది సమావేశాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. దీంతో ఆరవతేది సమావేశాన్ని నిర్వహిస్తామని జలవనరుల శాఖ కార్యదర్శి ముఖర్జీ అన్నారు.

(మిగతా 2లో..)

ఛత్తీస్‌గఢ్ : బీజేపీ 48, కాంగ్రెస్ 40 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఇతరులు 2 స్థానాల్లో..
రాజస్థాన్ : బీజేపీ 108, కాంగ్రెస్ 75 స్థానాల్లోనే ఆధిక్యంలో ఉన్నాయి..
మధ్యప్రదేశ్ : బీజేపీ 161, కాంగ్రెస్ 65 స్థానాల్లో ఉండగా ఇతరులు 16 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు.



# వికసించిన.. కమలం

## మూడు రాష్ట్రాల్లో హవా

ఆ మూడు చోట్లా ఒక్కటీ నెగ్గని హస్తం
కాంగ్రెస్ కొంపకూల్చిన కుమ్ములాటలు
ఉన్న రాజస్థాన్ కూడా ఢమాల్
మధ్యప్రదేశ్‌లోనూ కమలం శోభ

కేంద్రంలో బీజేపీ సర్కారుకు, ప్రతిపక్షాలకు సెమీ ఫైనల్స్‌గా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్. తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిరాశ తప్పలేదు. తన సొంత రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ కు అధికారం చేజారినట్టే అయ్యింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ జాతకాలు తిరగబడగా.. మధ్యప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోలేదు. పైగా ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో బీజేపీ పాగాకు సిద్ధపడుతోంది. ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల లెక్కింపు, ఫలితాల సరళిని పరిశీలిస్తే... మధ్య భారతంలోని మూడు రాష్ట్రాల్లో ప్రధాని నమో ప్రభ.. మరోసారి కనిపించింది.

(మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(Redd . No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
INVESTORS AMONGST MEMBERS SNEHA MACS
PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS
డిసెంబర్ 6న
బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి జ్ఞాపకార్థం
మీ డిపాజిట్ పై 13% వడ్డీ ఇవ్వబడును.
ఈ సువర్ణావకాశం డిసెంబర్ 31 వరకు డిపాజిట్ చేసిన వారికి మాత్రమే
ఆంధ్రప్రదేశ్ - విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ- హైదరాబాద్: 040-29299989,7660027682 పొన్నూరు: 9618444604
ఆంధ్రప్రదేశ్ డోర్ నెం. 50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్ , విశాఖపట్నం- 530016
తెలంగాణ: డోర్. నెం. 6-29-3, మూడవ అంతస్తు, దేలత్ ప్లాజా, లక్డికపూల్. హైదరాబాద్ -500004
E-mail:snehamacsltd@gmail.com

## జనసేన గెలిచిన వెంటనే జగ్గంపేటలో 5 కోట్ల రూపాయలతో తూర్పు కాపుల సంక్షేమ భవనం నిర్మాణం



జగ్గంపేట: తూర్పు కాపుల సంఘం ఆహ్వానం మేరకు కార్తీక వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర. ఈ మేరకు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శక్తివంచన లేకుండా కష్టపడి పనిచేసే వ్యక్తిత్వానికి తూర్పు కాపులు నిదర్శనం అని అన్నారు. మరో మూడు నెలల్లో జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత జగ్గంపేటలో 5 కోట్ల రూపాయల నిధులతో తూర్పు కాపుల సంక్షేమ భవనం నిర్మాణం చేపట్టి వచ్చే ఏడాది కార్తీక వనసమారాదన కార్యక్రమం ఆ భవనంలోనే నిర్వహించుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు.

## చక్రంలో చీర కొంగు చిక్కుకొని మహిళ మృతి



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి: బండి చక్రంలో చీర కొంగు చిక్కుకొని మహిళ మృతి చెందిన సంఘటన గండేపల్లి మండలం మల్లేపల్లి లో సంభవించింది. వివరాల్లోకి వెళ్తే 02.12.2023 తేదీన రాత్రి సుమారు 11 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చాగల్లు గ్రామం నకు చెందిన బద్దిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ అతని భార్య బద్దిరెడ్డి సత్యవతి కలిసి వారి యొక్క మోటార్ సైకిల్ పై చాగల్లు నుండి అన్నవరం వెళుచుండగా మార్గ మధ్యలో మల్లేపల్లి గ్రామం వచ్చేసరికి మోటార్ సైకిల్ నడిపే బద్దిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ తన మోటార్ సైకిల్ స్పీడ్ గా అజాగ్రత్తగా నడపడం వల్ల మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న బద్దిరెడ్డి సత్యవతి జారీ తన చీర కొంగు మోటార్ సైకిల్ వెనుక చక్రంలో పడి కొద్ది దూరం ఈడ్చుకుంటూ పోవడం వల్ల బద్దిరెడ్డి సత్యవతికి తలకు బలమైన గాయం అయ్యి 108 అంబులెన్స్ లో రాజమండ్రి గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే బద్దిరెడ్డి సత్యవతి చనిపోయినట్లు నిర్ధారించారు. బద్దిరెడ్డి సత్యవతి తండ్రి అల్లుబోను పాపారావు ఇచ్చిన రిపోర్టుపై గండేపల్లి ఎస్. ఐ వై గణేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశ్వబ్రాహ్మణ కార్తీక వన సమారాదన




గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 3: మండల కేంద్రమైన గోకవరంలో విశ్వబ్రాహ్మణ కుటుంబాల ఆధ్వర్యంలో ఆదివారం గంగాలమ్మ వారి ఆలయ సమీపంలో బంకు రెడ్డి పామాయిల్ తోటలో విశ్వబ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేదారేశ్వర అమ్మవారికి పూజ నిర్వహించారు మహిళ మహారాణులకు కుర్చీలాట పిల్లలకు లెమన్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించారు. డాన్స్ ప్రోగ్రాలు పెట్టి ప్రధమ ద్వితీయ తృతీయలకు బహుమతులు అందించారు. అనంతరం మధ్యాహ్నం 11 గంటల నుండి కార్తీక వన సమరదానలో మండలం లోని అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు తో పాటు సుమారు 1000 మంది కార్తీక వన సమరదానలో పాల్గొన్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల అలర్ట్

## సహాయక చర్యలకు అన్ని శాఖలూ సిద్ధంగా ఉండాలని ఆదేశం
## కలెక్టరేట్, జీవీఎంసీలో కంట్రోల్ రూమ్‌లు



విశాఖపట్నం, డిసెంబరు 3 :తుఫాన్‌కు సంబంధించి వాతావరణ శాఖ జారీచేసిన హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్టు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం జీవీఎంసీ కమిషనర్ సాయికాంతవర్మతో కలిసి అధికారులతో వెబెక్స్ నిర్వ హించారు. తుఫాన్ వల్ల ఈనెల నాలుగు నుంచి ఆరో తేదీ వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తీర ప్రాంత మండలాల అధికారులు అలర్ట్‌గా ఉండాలన్నారు. అధికారులకు సెలవులు ఉండవని పేర్కొ న్నారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని జీవీఎంసీ పరిధిలో ముంపు, కొండవాలు ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదే శించారు. కాలువల్లో చెత్త తొలగించాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా పంపింగ్ స్టేషన్ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని నీటి సరఫరా విభాగం ఎస్‌ఈని ఆదేశించారు. ఈపీడీసీఎల్ కూడా సన్నద్ధంగా ఉంటూ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురైతే ప్రత్యామ్నాయంగా ఇన్వెంటరీ లెవెల్ ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. గాలులకు కూలిన చెట్లు, కొమ్మలు తొలగించడానికి పవర్ కట్టర్లు సిద్ధం చేయాలని రోడ్లు భవనాల ఎస్‌ఈని ఆదేశించారు. మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం లేకుండా ప్రతిచోట జనరేటర్లు ఏర్పాటుచేయాలని టెలికం ఆపరేటర్లకు సూచించారు. పున రావాస కేంద్రాలు ఏర్పాటుచేస్తే రేషన్ పంపిణీకి పౌరసరఫరాల శాఖకు సమాచారం అందజేయాలన్నారు. పొలాల్లో ఉన్న పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించు కోవాల్సిందిగా రైతులకు సూచించాల్సిందిగా వ్యవసాయ శాఖ జేడీని ఆదేశించారు. తుఫాన్ షెల్టర్లు భద్రంగా ఉన్నాయా లేదో చూసి శానిటేషన్ చేయాలని, నగర పరిధిలో 25, గ్రామీణ ప్రాంతంలో 20 ప్రాంతాలు గుర్తించామని పేర్కొంటూ అక్కడ 50 వేల మందికి వసతి కల్పించవచ్చు నన్నారు. కేంద్రాల్లో భోజనాలు, దుప్పట్లు, మెడికల్ కిట్లు, లైటింగ్, మంచినీరుతో సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్‌లను ఆదేశించారు. తుఫాన్ సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ దళాలు సిద్ధంగా ఉన్నందున అవసరం మేరకు వాటి సేవలు వినియోగిస్తామన్నారు. ఇంకా ప్రతిచోట వైద్య శిబిరాలు ఏర్పాటుకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉండాలన్నారు. టీచింగ్ ఆస్పత్రులు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో తుఫాన్ సహాయక చర్యలు చేపట్టేందుకు ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాలతో సమన్వయం చేసుకోవాలని జడ్పీ సీఈవోను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

రైతుల్లో ఆందోళన

తుఫాన్‌తో రైతులు అప్రమత్తమయ్యారు. పెందుర్తి, భీమిలి, పద్మనాభం మండలాల్లో చాలావరకూ వరి కోతలు ఇప్పటికే పూర్తయ్యాయి. తుఫాన్ హెచ్చరికతో పనలు ఆరకుండానే రైతులు కుప్పలు వేస్తున్నారు. మరికొందరు వరి పనలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే కొన్నిచోట్ల పంట ఇంకా కోతకు రాలేదు. అటువంటి నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

కంట్రోల్‌రూమ్‌లు

తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్, జీవీఎంసీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశారు. కలెక్టరేట్‌లో 0891-2590102,0891-2590100, జీవీఎంసీలో 0891-2860106, టోల్‌ఫ్రీ నంబరు 18004250009కు ఫోన్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పన్ను వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్

విశాఖపట్నం: ప్రజాపాలన ప్రతినిధి :పన్ను వసూళ్లపై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ ప్రత్యేక దృష్టిసారించారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నుతోపాటు నీటి చార్జీలు వసూలుకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో శతశాతం పన్ను వసూలు చేయాలని ఆయన పట్టుదలగా ఉన్నారు.జీవీఎంసీ పరిధిలో 5.6 లక్షల అసెస్‌మెంట్లు ఉన్నాయి. వీటి ద్వారా గత ఏడాది రూ.357.53 కోట్లు ఆస్తి పన్ను వసూలు కాగా, ఈ ఏడాది రూ.395.3 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితోపాటు ఖాళీ స్థలాల పన్ను రూపంలో రూ.50 కోట్లు, నీటి సరఫరా చార్జీల ద్వారా రూ.209.51 కోట్లు వరకూ వసూలు చేయాలని టార్గెట్‌గా నిర్ణయించారు. ఆస్తిపన్ను వసూళ్లను పరిశీలిస్తే నవంబరు 30 నాటికి రూ.249.17 కోట్లు వసూలైంది. ఇందులో రూ.85.02 కోట్లు ఆన్‌లైన్ చెల్లింపులు, రూ.162.34 కోట్లు జీవీఎంసీ పరిధిలోని సౌకర్యం కేంద్రాల ద్వారా వచ్చింది. మరో రూ.1.81 కోట్లు ఇటీవల ప్రవేశపెట్టిన ఈ-పోస్ యంత్రాల ద్వారా వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి వసూలు చేశారు. అలాగే ఖాళీ స్థలాల పన్ను రూపంలో రూ.50 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా నవంబరు 30 నాటికి దాదాపు రూ.41 కోట్లు వసూలైంది. ఇందులో రూ.12 కోట్లు ఆన్‌లైన్, రూ.28.5 కోట్లు సౌకర్యం కేంద్రాల ద్వారా రాగా, మరో రూ.30 లక్షలు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు వసూలు చేశారు. అదేవిధంగా నీటి సరఫరా చార్జీల విషయానికి వస్తే రూ.209.52 కోట్లు వసూలు లక్ష్యం కాగా రూ.121.44 కోట్లు వసూలైంది. ఇందులో రూ.6.65 కోట్లు ఆన్‌లైన్, రూ.110.08 కోట్లు సౌకర్యం కేంద్రాల ద్వారా వసూలు కాగా, రూ.4.71 కోట్లు కార్యదర్శులు వసూలుచేశారు. మార్చి నెలాఖరు నాటికి శతశాతం పన్నులు వసూలు చేయాల్సి ఉన్నందున జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల్లో అత్యధికులు ఆన్‌లైన్‌లో లావాదేవీలు పూర్తిచేస్తున్నందున ఆ మొత్తం నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణలోని సీఎఫ్ఎంఎస్‌కు చెందిన పీడీ అకౌంట్‌కు జమ అయిపోతోంది. ఆ మొత్తాన్ని దశల వారీగా జీవీఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి ఇస్తోంది. ఈ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంటోంది. దీంతో ఆన్‌లైన్‌లో పన్ను చెల్లింపు లావాదేవీలను తగ్గించి, జీవీఎంసీ ఖాతాకు ఎక్కువ మొత్తం జమ అయ్యేలా చూడాలనే ఉద్దేశంతో కమిషనర్ ఈ-పోస్ యంత్రాలను కొనుగోలు చేశారు. వాటిని వార్డు సచివాలయంలోని అడ్మిన్ కార్యదర్శులకు అందజేసి తమ పరిధిలోని ఆస్తి పన్ను, వీఎల్‌టీ, నీటి సరఫరా చార్జీలను వసూలు చేయించాలని, లేదంటే వార్డు సచివాలయంలో పన్ను చెల్లించేందుకు వచ్చేవారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## ఈ నెల 6న ఇండియా కూటమి సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. బీజేపీ, దాని మిత్రపక్షాలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, మరికొన్ని ప్రాంతీయ పార్టీలు ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మునపటి మీటింగ్‌కు శివసేన(యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే సారథ్యం వహించారు. నాటి సమావేశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటూ పలువురు ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే.. నేడు విడుదలైన నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతోంది. తాజాగా లెక్కల ప్రకారం, 230 అసెంబ్లీ సీట్లున్న మధ్యప్రదేశ్‌లో బీజేపీ 161 సీట్లలో ఆధిపత్యంలో ఉండగా కాంగ్రెస్ 68 స్థానాల్లో ముందంజలో ఉంది. రాజస్థాన్‌లో 199 సీట్లకు గాను 113 సీట్లలో బీజేపీ లీడ్‌లో ఉండగా కాంగ్రెస్ 71 సీట్లలో ఆధిపత్యంలో ఉంది. ఇక 46 మేజిక్ ఫిగర్‌గా ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లో బీజేపీ 54 స్థానాల్లో, కాంగ్రెస్ 34 స్థానాల్లో లీడ్‌లో ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ఘన విజయం దిశగా దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇక బీజేపీ 10 స్థానాల్లో తన ఆధిపత్యం కొనసాగిస్తోంది.

## ఐక్య గ్రాండ్ క్రిస్మస్ ను విజయవంతం చేయండి: కన్నబాబు



గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 3: మండల కేంద్రమైన గోకవరంలో కొల్లాటి శ్రీను లేఅవుట్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడు తున్న క్రైస్తవ సంఘ పాస్టర్స్ జగ్గంపేట నియోజవర్గ ఐక్యగ్రాండ్ క్రిస్మస్ ను గోకవరంలో సోమవారం నాడు జరగబోయే ఈ కార్యక్రమానికి వేలాదిగా క్రైస్తవ విశ్వాసులు, క్రైస్తవ స్నేహితులు హాజరుకానున్నారని ప్రశాంత్ కుమార్(కన్న బాబు) కోరారు. ఈ కార్యక్రమానికి ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ ప్రతాప్ సిన్హా, బిషప్ సజ్జా బర్నబాస్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. సామ్యూల్ సాగర్, ఆంధ్రప్రదేశ్ ఏఐసిసి అధ్యక్షులు రెవ.రైమో జుహాని హలోనెన్, ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ ట్రెజరర్ బిషప్ డి యస్ వి యస్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ బి రాజు,రెవ. విజయ్ కుమార్, రెవ. జె వరప్రసాద్, రెవ. జాన్ బాబు, రెవ. మనోహర్ పాల్గొన్నారు.

## కృష్ణాజలాల వివాదంపై 6న కీలక సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని సూచించారు. నీటి విడుదలకు సంబంధించి ఎపి ఇచ్చిన ఇండెంటుపై సోమవారం కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కెఆర్ఎంబి చైర్మన్ శివనందన్ కు ఆయన సూచించారు విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా వ్యవహరిస్తోందని అన్నారు. తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని కారణంగానే ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు.

## గంపగుత్తగా ఫారం-7లు తీసుకోవద్దు

అమరావతి, డిసెంబరు 3: ఓట్ల తొలగింపు కోసం గంపగుత్తగా వచ్చే ఫారం-7 దరఖాస్తులను భౌతికంగా తీసుకోవద్దని మరోసారి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ఆయన పునరుద్ఘాటించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లైములు, అభ్యంతరాలు డిసెంబరు 9వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ తేదీలోపు దాఖలు చేసిన క్లైములు అభ్యంతరాలు విచారణ చేసి, డిసెంబరు 26 తేదీ నాటికి పరిష్కరిస్తామని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లపై అభ్యంత రాలు ఉంటే ఆ నియోజకవర్గంలోని ఓటరు ద్వారా అభ్యంతరం తెలపవచ్చారు. అయితే ఎన్నికల సంఘం ఫార్మాట్‌లో ఆన్‌లైన్‌లో, ఆయా పార్టీలకు సంబంధించిన బీఎల్ఏల ద్వారా బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలకు ఫారం-7లు అందజేయవచ్చని స్పష్టం చేశారు. అయితే ఫిజికల్ మోడ్‌లో బల్క్ ఫారం-7లు ఆమోదించేదిలేదని ఆయన స్పష్టం చేశారు.

# వికసించిన కమలం

కేంద్రంలో బీజేపీ సర్కారుకు, ప్రతిపక్షాలకు సెమీ ఫైనల్స్ గా మ ధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్గఢ్. తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో జరి గిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిరాశ తప్పలేదు. తన సొంత రా ష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్‌లో కాంగ్రెస్ అధికారం చేజారినట్టే అ య్యింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ జాతకాలు తిరగబడ గా.. మధ్యప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోలేదు. పైగా ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో బీజేపీ పాగాకు సిద్ధపడు తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల లెక్కింపు, ఫలితాల సరళిని పరిశీలిస్తే... మధ్య భా రతంలోని మూడు రాష్ట్రాల్లో ప్రధాని నమో ప్రభ.. కనిపించింది.


**రాజస్థాన్‌లో కాంగ్రెస్ ధమాల్..**

దేశంలోనే అనేకసంక్షేమ పథకాలతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ పాలన ప్రజలకు అంత్యంత చేరువైందని.. ఇక.. బీజేపీ గతి అధోగతేనని, ప్రధాని నరేంద్ర మోదీ గాలి తీసేస్తున్నామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గొప్పలు పోయారు. ఎగ్జిట్ పోల్స్ కూడా కాంగ్రెస్‌కు పట్టం కట్టాయి. కానీ, ఎన్నికల ఫలితాలు ఇందుకు భిన్నంగా వెలువడుతున్నాయి. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరగా దూసుకుపోతోంది. మొత్తం ఓటింగ్ జరిగిన 199 సీట్లల్లో.. బీజేపీ 108సీట్లల్లో, కాంగ్రెస్ 75 సీట్లల్లో, ఇతర పార్టీలు 16 స్థానాల్లోలీడింగ్‌ఉన్నాయి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చే అవకాశం కనిపించటం లేదు.

**కొంప కూల్చిన కుమ్ములాట..**


అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం శాంతి భద్రతల్లో వైఫల్యం, పార్టీలో అంతర్గత విభేదాలు కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారాయి. దీంతో రాజస్థాన్ కాంగ్రెస్ పరిస్థితిని బీజేపీ తనకు అనుకూలం గా ర్చుకుంది. రాజస్థాన్ లో విజయం దిశగా దూసుకుపోతోం ది. దీంట్లో భాగంగానే మ్యాజిక్ ఫిగర్ ను కూడా దాటేసి ఆధిక్యం లో కొనసాగుతోంది. ఇక ఇప్పటి వరకు అందిన సమాచారం వరకు ఇతరులు కూడా తమ ప్రభావాన్ని చూపుతున్నారు.

**చత్తీస్గఢ్లో కాంగ్రెస్ చతికిల**



ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చత్తీస్ గఢ్లో చతికిల పడింది. గిరిజనం, మావోయిజం ప్రభావాల ఈ రాష్ట్రంలో బీజేపీ మరో సారి పాగా వేయటానికి సర్వ సన్నద్ధమవుతోంది. బీజేపీ నేత రామన్ సింగ్ మరో సారి సీఎంగా పీఠం అధిష్టించనున్నారు. దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ అన్నీ చత్తీస్గఢ్లో కాంగ్రెస్దే విజయం ఖాయమని కొక్కొరొక్కో అని కోడై కూసినా.. ఎగ్జిట్ పోల్స్ తిరగబడ్డాయి. బీజేపీ 55 స్థానాల్లో అగ్రస్థా నంలో ఆదిపత్యాన్ని ప్రదర్శిస్తుంటే.. అధికార కాంగ్రెస్ పార్టీ 32 స్థానాల్లోనూ ఇతరులు మూడు స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. పటన్ నియోజక వర్గంలో ఇక సీఎం భూపేష్ బాఘేల్ తన సమీప బీజేపీ ప్రత్యర్థి, సీఎం మేనల్లుడు విజయ్ బాఘేల్ విజయం దిశగా పరుగులు పెడుతున్నారు. ఇక మాజీ సీఎం తనయుడు జనతా కాంగ్రెస్ (చత్తీస్గఢ్) పార్టీ అధినేత అమిత్ జోగి కూడా భూపేష్ బాఘేల్కు చుక్కలు చూపించారు. ఇక బీఎస్పీ, గోండ్వానా గణ పరిషత్ పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ అపజ యానికి సరిపడా ఓట్లు చీల్చాయి. ఫలితంగా చత్తీస్గఢ్లో కాంగ్రెస్ పార్టీ చతికిల పడింది.

**మధ్య ప్రదేశ్‌లో అదే కమలం శోభ..**



మధ్యప్రదేశ్ లో బీజేపీ హవాకు బ్రేక్ పడలేదు. కాంగ్రెస్ ఎంత యత్నించినా బీజేపీ మాత్రం తన అధికారాన్ని కాపాడుకుంది. ఎగ్జిట్ పోల్స్ కూడా బీజేపీకే విజయం ప్రకటించాయి. అందుకు అనుగుణంగా బీజేపీ,కాంగ్రెస్ పార్టీల ఆధిక్యత కనిపిస్తోంది. మొత్తం 159 సీట్లల్లో బీజేపీ అగ్రస్థానంలో.. కాంగ్రెస్ పార్టీ 67స్థా నాల్లో, ఇతరులు 4 స్థానాల్లో ఆధిక్యత ప్రదర్శిస్తున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో బీజేపీ శ్రేణులు సంబరాలు చేస్తున్నాయి. సీఎం శివరాజ్ సింగ్ కార్యాలయంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా సీఎం శివరాజ్ సింగ్ మాట్లాడుతూ.. మధ్య ప్రదేశ్ మదిలో మోదీజీ, మోదీజీ మదిలో మధ్య ప్రదేశ్ ఉందని చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీలో మళ్లీ



నిరాశ తప్పలేదు. బీజేపీని ప్రజలకు దూరం చేయలేక పోవటానికి కారణాలను అన్వేషిస్తున్నారు. ఇక్కడ బీఎస్పీ, ఆప్ ప్రభావం కనిపించలేదు. అన్నిటి కంటే.. కాంగ్రెస్‌లో అదే అంతర్గత కుమ్ములాట దెబ్బ తీసిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ మధ్య ప్రదేశ్లో బీజేపీకే అవకాశాలు మెరుగుపడుతున్నాయని, రైతులు, దళితుల ఓట్లను రాబట్టటంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందినట్టు తెలుస్తోంది.

## ఆరుబయటే చదువులు!

అజిత్‌సింగ్‌నగర్, డిసెంబరు 3 : ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని, నాడు-నేడు ద్వారా పాఠ శాల రూపరేఖలే మార్చివేసి నాణ్యమైన విద్యను అందిస్తుందని వైసీపీ ప్రజా ప్రతినిధులు వేదికపై చెప్పే ఉపన్యాసాలు. కాని నగర శివారుల్లో మాత్రం ప్రజా ప్రతి నిధులు చెప్పిన మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోతోంది. అజిత్‌సింగ్‌నగర్ వాంబేకాలనీలోని జంధ్యాల దక్షిణామూర్తి హైస్కూల్‌లో పరిస్థితి వైసీపీ నేతల ఉత్తర ప్రగల్భాలకు అద్దం పడుతోంది. నాడు-నేడు కింద పాఠశా ల అభివృద్ధికి సుమారు రూ. 94 లక్షలు మంజూరైనాయి. నూతనంగా 16 అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా స్థలాభావం కారణంగా రెండేళ్ల క్రితం 10 అదనపు తరగతి గదుల నిర్మాణాలను అధికారులు ప్రారంభించారు. పాఠశాలలో ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసి స్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అదనపు తర గతి గదుల నిర్మాణంలో జాప్యంతో విద్యార్థులు మండు టెండలోనే విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో ఎప్పుడు తమ పిల్లలకు ఎలా ఉంటుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండుటెండలో తరగతులు నిర్వహించడంపై హెచ్‌ఎంను ప్రశ్నిస్తే సమాధానం రాక పోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సంక్షోభంలో వ్యవసాయం



కోలవెన్ను (కంకిపాడు), డిసెంబరు 3 : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయం సంక్షోభం లోకి వెళ్లిందని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కోల వెన్ను, పునాదిపాడు, తెన్నేరు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటిం చారు. కల్లాలు, మెరక ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యాన్ని, కాటా వేసి రవాణా కోసం ఎదురు చూస్తున్న రైతులను ఆయన పరామ ర్శించారు. వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఆర్‌బీకే అధికారుల నిర్లక్ష్యంపై మం డిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు నెలల పాటు కష్టపడి, పుస్తులు తాకట్టు పెట్టి వ్యవసాయం చేస్తున్న రైతాంగాన్ని ఆదుకో వడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. లాభం పక్కన పెడితే పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన అధికారులు అధికార పార్టీ నాయకులకు గులాం గిరి చేస్తున్నారని మండిపడ్డారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా అందుకు అనుగుణంగా ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తాత్సారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీలకు జీపీఎస్ అంటూ, ఎక్కడా లేని ఆంక్షలు విధించి రైతులను నట్టేట ముంచుతుందని మండి పడ్డారు. తక్షణం ధాన్యం కొనుగోలు చేయాలని, అందుకు అవసరమైన హమాలీలు, లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తుమ్మల జగదీష్, చిట్టిబాబు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు శిబిరాలని తెలిసేదెలా?

### నాలుగు శిబిరాలున్న పీసీఆర్ కాలేజీ బయట కనిపించని బ్యానర్/బోర్డు

### సరిగా ప్రచారం చేయని అధికార యంత్రాంగం

### పట్టణాల్లో పలచగా, గ్రామాల్లో ఎక్కువగా దరఖాస్తులు




చిత్తూరు, : ఓటర్ల జాబితాలో అర్హులను చేర్చాలని, అనర్హులను తొలగించాలని కేంద్ర ఎన్నికల సంఘం శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించింది. జిల్లాలో తొలిరోజున 1762 పోలింగ్ కేంద్రాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. కొన్ని శిబిరాలను ' పరిశీలించగా.. ఎక్కడా ఇది ప్రత్యేక శిబిరం అని ప్రజలకు తెలిసేలా బ్యానర్లు, బోర్డులను ఏర్పాటు చేయలేదు. దీంతో చాలా చోట్ల బీఎల్వోలు రోజంతా ఖాళీగా కూర్చొని వెళ్లిపోయారు. చాలా చోట్ల బీఎల్వోలు రికార్డుల నిర్వహణను పట్టించుకోలేదు. మున్సిపాలిటీల్లో అధికారులు ఓటు నమోదుపై ర్యాలీలు నిర్వహించడం, ఆటోల్లో మైకు ద్వారా ప్రచారం చేసినా ఇది పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేదనే చెప్పాలి. ఇక, జిల్లాలో 37 వేల మంది 18-19 ఏళ్ల యువతకు గాను ఇంకా 25 వేల మంది ఓటు నమోదు చేసుకోలేదు. వీరంతా ఈ శిబిరాలను వినియోగించుకుని ఓటరు కావాల్సి ఉంది.

**నాలుగు శిబిరాలకు రెండే దరఖాస్తులు**

చిత్తూరు నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 66, 67, 68, 69 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఈ నాలుగు కేంద్రాలకు సంబంధించిన ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలను శనివారం ఇక్కడే నిర్వహించారు. రోజంతా నలుగురు బీఎల్వోలు అందుబాటులో ఉన్నారు. నాలుగు కేంద్రాల్లోనూ ఓటు నమోదుకు ఒకటి, తొలగింపునకు మరోటి చొప్పున దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. హైరోడ్డు, చర్చివీధి, నాయుడు బిల్డింగ్స్, రంగారెడ్డి వీధి, రాగిమాను వీధి, జైలుఖానా వీధి, ఏఎసఎం స్ట్రీట్, హసన్‌ఖాన్ వీధి, పోస్టాఫీసు తదితర ప్రాంతాలకు చెందిన వారంతా ఇక్కడే సవరణలు చేసుకోవాల్సి ఉంది. అసలు ఇక్కడ పోలింగ్ కేంద్రాలున్నాయని, ఓటు నమోదు శిబిరాలను ఏర్పాటు చేశారని చుట్టూ ప్రజలకు తెలిసేలా కళాశాల గేటు బయట కనీసం బ్యానర్ ఏర్పాటు చేయలేదు. దీంతో నాలుగు కేంద్రాలకు కలిపి రెండు దరఖాస్తులు మాత్రమే అందాయి. ఇలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్దా బ్యానర్లు ఏర్పాటు చేయలేదు. ప్రజలకు కనిపించేలా కూడా శిబిరాన్ని ఏర్పాటు చేసుకోకుండా బీఎల్వోలు ఎక్కడో లోపల కూర్చున్నారు.

**ఓటు తొలగింపునకు పాత ఇంటి యజమాని సంతకం?**

చిత్తూరు నగరం గాండ్లపల్లె హైస్కూల్‌లో 48, 49 పోలింగ్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. శనివారం అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. 'ఓ ప్రాంతంలో ఉండి మరో ప్రాంతానికి వెళ్లిన ఓట్లను తొలగించేందుకు పాత ఇంటి యజమానితో ఫాం 7 మీద సంతకం పెట్టాలని బీఎల్వోలు కోరుతున్నారు. ఒకవేళ సంతకం పెడితే ఓటు కోల్పోయిన వ్యక్తి ఇంటి యజమానిని ప్రశ్నిస్తారని భయపడుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలి' అని టీడీపీ బూత్ కమిటీ ఏజెంట్ యువరాజులునాయుడు ఫిర్యాదు చేశారు. వివిధ కారణాలతో ఓట్లను తొలగించమని ఇచ్చిన 48 ఫిర్యాదులను పట్టించుకోవడం లేదని కూడా చెప్పారు.

**నోటీసులకు స్పందించకుంటే ఓట్ల తొలగింపు**

నగరంలోని సత్యనారాయణపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 53, 114 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన శిబిరాలను నిర్వహించారు. 53వ పోలింగ్ కేంద్రానికి సంబంధించి 18 మంది ఓటర్లకు బీఎల్వో ఫార్మెట్-బీ నోటీసులను పోస్టులో పంపించారు. అవన్నీ వెనక్కి వచ్చేశాయి. ఇక వాటిని తొలగించనున్నారు. రెండు ఓటరు కార్డుల్లో ఒకే ఫోటో.. ఒకే పేరు ఉంటే వారికి ఫార్మెట్-ఏ నోటీసులను, శాశ్వతంగా వలస వెళ్లినవారికి ఫార్మెట్-బీ నోటీసులను ఆయా రిటర్నింగ్ అధికారి సంతకంతో పోస్టులో పంపిస్తున్నారు. ఇలా జిల్లా వ్యాప్తంగా సుమారు 14 వేల నోటీసులను పంపించారు.

**మళ్లీ కుప్పలుగా దరఖాస్తులు**

ప్రత్యేక ఓటు శిబిరాలను నవంబరు 4, 5 తేదీల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఫాం6 లు 9266, ఫాం7లు 7 వేలు, ఫాం8లు 4824 వచ్చాయి. అవన్నీ ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండో విడతలో శని, ఆదివారాల్లో శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా అదే స్థాయిలో దరఖాస్తులు వస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఓటు నమోదు, తొలగింపు దరఖాస్తులు పెద్దగా రాలేదు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున వచ్చాయి. చిత్తూరు నగరంలోని 150 శిబిరాల్లో మూడు రకాల దరఖాస్తులు 918 వచ్చాయి. చాలాచోట్ల ఒకట్రెండు దరఖాస్తులే రావడం ఆశ్చర్యకరం. అలాగే శిబిరాల్లో ఓటు నమోదుకు ఫాం6లు అధికంగా వచ్చాయి. చిత్తూరు మున్సిపాలిటీలో 500, కుప్పం (అర్బన్, రూరల్)లో 437, పుంగనూరు (అర్బన్,రూరల్)లో 415, పలమనేరు (అర్బన్, రూరల్)లో 214, శాంతిపురంలో 228 దరఖాస్తులు వచ్చాయి. కుప్పంలో నియోజకవర్గంలో ఓటు నమోదుకు 662, తొలగింపునకు 275, అడ్రస్ మార్పునకు 312 దరఖాస్తులు వచ్చాయి.

**రికార్డులు నిర్వహించని బీఎల్వోలు**

ఓటరు శిబిరాల్లో ఉన్న బీఎల్వోలు చాలా మంది అవసరమున్న ఎలాంటి రికార్డులను నిర్వహించడం లేదు. శనివారం ఆంధ్రజ్యోతి బృందం జిల్లాలోని కొన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించింది. వాస్తవానికి ప్రతి శిబిరంలో ఇన్‌స్పెక్షన్ రిజిస్టర్.. వచ్చిన మూడు రకాల దరఖాస్తుల వివరాలు నమోదు చేసుకునేందుకు మూడు రకాల పుస్తకాలు.. జంక్ ఓటర్స్.. వందేళ్లకు పైబడిన ఓటర్లు.. ఒకే ఇంట్లో పది ఓట్లకు మించిన ఓటర్ల వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఏ కేంద్రంలోనూ ఇలాంటి రికార్డులు కనిపించలేదు. చిత్తూరు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్ సత్యనారాయణపురం, ఐటిఐ, గాండ్లపల్లె వంటి 29 శిబిరాలను తనిఖీ చేసి రికార్డులను నిర్వహించాలని బీఎల్వోలకు సూచించారు.

**ఒక ఫొటో.. మూడు ఓట్లు**

నగరి, డిసెంబరు 2: ఒక ఫొటో. మూడు పేర్లతో.. మూడు ప్రాంతాల్లో ఓటుంది. దీనిపై నోటీసు రావడంతో నగరికి చెందిన శకుంతల కంగుతిన్నారు. నగరి పట్టణ పరిధి గాండ్ల వీధిలో (25వ వార్డు) 10-6-287ఏ ఇంటి నెంబరులో ఆమె కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. ఇక్కడే ఓటు హక్కు ఉంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 1-57 ఇంటి నెంబరులో కుమ్మరి వీధిలో కాంచనదేవి పేరుతో ఉన్న ఓటుకు ఈమె ఫొటో ఉంది. అలాగే, సత్యవేడు నియోజకవర్గంలో చిన్నఏటివాకంలో గోవిందమ్మ పేరుతో ఉన్న ఓటరుకూ ఈమె పేరు ఉంది. ఇలా మూడు చోట్ల ఓటు ఉందని, మీకు ఎక్కడ ఓటు కావాలంటే అక్కడ ఉంచుతామంటూ ఎన్నికల అధికారి అయిన ఆర్డీవో సృజన నుంచి నోటీసులు అందాయని శకుంతల తెలిపారు. తాను ఇచ్ఛాపురమే వెళ్లలేదని, అలాంటిది అక్కడ తనకు ఓటు ఎలా వచ్చిందని ఆమె ప్రశ్నించారు.

| అసెంబ్లీ నియోజకవర్గం | ఫాం-6 | ఫాం-7 | ఫాం-8 | మొత్తం |
|---|---|---|---|---|
| పుంగనూరు | 913 | 434 | 445 | 1792 |
| నగరి | 441 | 390 | 154 | 985 |
| జీడీనెల్లూరు | 624 | 314 | 269 | 1207 |
| చిత్తూరు | 648 | 329 | 351 | 1328 |
| పూతలపట్టు | 419 | 478 | 301 | 1198 |
| పలమనేరు | 815 | 414 | 248 | 1477 |
| కుప్పం | 662 | 275 | 312 | 1249 |
| జిల్లా మొత్తం | 4522 | 2634 | 2080 | 9236 |

ఫాం 6 - కొత్త ఓటరు నమోదు ఫ ఫాం7 - ఓట్ల తొలగింపు ఫ ఫాం 8 - మార్పులు, చేర్పులు

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayIndia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**నం. B/SG. టెండరు నోటీసు/ 17-18/2023-24, తేది: 30-11-2023** PUB/1303

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పని కొరకు **28-12-2023 తేదీన 15.30 గం.ల** వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

**క్ర.సం.1, టెండరు నోటీసు నం.** SCR-BZA-SNT-E17-OT-23-24, **తేది:** 30-11-2023, **పని పేరు: విజయవాడ డివిజన్** : కడియం, ఎలమంచిలి స్టేషన్ల వద్ద 3 మీ. వెడల్పుతో కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు, TDD స్టేషన్ వద్ద 3 మీటర్ల వెడల్పుతో కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌తో ప్రస్తుతమున్న రైల్ లైఫ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క పునఃస్థాపన మరియు తుని స్టేషన్ వద్ద 6 మీ. వెడల్పుతో 2వ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటుకు సంబంధించి టెలికాం సౌకర్యాలు. **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.3.55.031 (KYM), **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.3.55.038 (YLM), **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.1.55.003 (TDD) & **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.3.55.032 (TUNI). **బయానా:** రూ. 49,000/-, **మొత్తం:** రూ. 24,51,157.00, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు.

**క్ర.సం.2, టెండరు నోటీసు నం.** SCR-BZA-SNT-E18-OT-23-24, **తేది:** 30-11-2023, **పని పేరు: విజయవాడ డివిజన్:** Sr.DEN/North/BZA అధికార పరిధిలోని ADEN/SLO సబ్ డివిజన్‌లో KYM & MPU స్టేషన్ మరియు ADEN/TUNI సబ్ డివిజన్‌లో BVM స్టేషన్ వద్ద హై లెవల్ ప్లాట్‌ఫారం ఏర్పాటుకు సంబంధించి టెలికాం సౌకర్యాలు. **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.3.55.053 (KYM), **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.3.55.039 (MPU) & **ప్రాజెక్ట్ ఐడి:** 11.06.53.22.3.55.023 (BVM). **బయానా:** రూ. 43,600/-, **మొత్తం:** రూ. 21,80,095.00, **పూర్తిచేయు కాలం:** 12 నెలలు, **CTB:** రూ. లేదు.

**వివరణ: ముగింపు తేది మరియు సమయం** : 28-12-2023న 15.30 గం.లు వరకు.

**1.** కాగోరు టెండరుదారులు ఏదైన టెండరుకు ఏవైనా మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించాలని కోరడమైనది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ**

A1795

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


## అనుమతుల్లేకుండా పాలకేంద్రం ఎలా కూలుస్తారు?

### కూల్చివేసిన పురాతన పాలకేంద్ర భవనం..

### ఎంపీపీని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

### పోలీసులకు ఇరు వర్గాల ఫిర్యాదు





వి.కోట, డిసెంబరు 3: వి.కోట మండలం బోయచిన్నాగనపల్లె పంచాయతీ లింగాపురంలోని బ్రిటీష్ హయాం నాటి పాలకేంద్రాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేయడం వివాదానికి దారితీసింది. శనివారం ఉదయం ఎక్స్‌కవేటరుతో ఉన్నపళంగా పాలకేంద్రాన్ని కూల్చుతుండగా.. అక్కడి వారు అడ్డగించారు. ఎంపీపీ యువరాజ్ ఆదేశాలతో తాము కూలుస్తున్నట్లు ఎక్స్‌కవేటరు ఆపరేటర్ చెప్పారు. తమ గ్రామంలో ఎవరి అనుమతి లేకుండా తొలగింపునకు ఒప్పుకొనేది లేదంటూ వాహనాన్ని ఆపేశారు. ఎంపీపీ అక్కడకు రాగా.. గ్రామస్తులు నిలదీశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పాడిరైతులు సహకార సంఘం అక్కడ పాలసేకరణ కోసం ఈ కేంద్రాన్ని వినియోగించుకునేవారమని, దానిని తొలగించాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ స్థలమని తాము గ్రం?థాలయ నిర్మాణం కోసం మార్కింగ్ ఇచ్చామని ఎంపీపీ బదులిచ్చారు. పంచాయతీ తీర్మానం ఉందని, అందుకే తొలగిస్తున్నామన్నారు. ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న స్థలాన్ని కాదని పురాతన నిర్మాణాన్ని ఎలా కూలుస్తారంటూ గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ భవనం తొలగింపు తమకూ తెలియదని, పంచాయతీలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని సర్పంచి స్పష్టంచేశారు. ఎంపీపీ కక్షపూరితంగా పురాతన భవనాన్ని తొలగిస్తున్నారని ఎక్స్‌వేటర్ తాళాలు, శిథిలాలు తరలిస్తున్న ట్రాక్టర్లను స్థానికులు అడ్డుకున్నారు. పాలకేంద్రాన్ని ధ్వంసం చేసి కబ్జాకు పాల్పడుతున్నారంటూ ఎంపీపీ యువరాజ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాళాలు సీఐ లింగప్పకు అందజేశారు. తనపై ఫిర్యాదు ఇచ్చారని తెలుసుకున్న ఎంపీపీ యువరాజ్ కూడా.. గ్రంథాలయ పనులు చేపడుతుంటే మాజీ ఎంపీటీసీ భక్తవత్సలం దౌర్జన్యంగా అడ్డుకుని, వాహనాలను ఆపించి తనను దూషించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరు పక్షాలను పిలిపించి ఎలాంటి తగాదా లేకుండా పనులు చేసుకోవాలని సీఐ సర్దిచెప్పి పంపారు. అధికార పార్టీ నేతలు కావాలనే ఈ పాలకేంద్రాన్ని తొలగించారని, ఈ ఘటనపై కేసు నమోదు చేయాలని టీడీపీ నేతలు పట్టుబట్టారు.

## టీటీడీ ఏడీ బిల్డింగ్‌ని ముట్టడించిన విద్యార్థులు



తిరుపతి, డిసెంబరు 3: ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి జితేంద్రకుమార్ ఆత్మహత్యకు కారణమైన విజిలెన్స్, కాలేజీ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ శనివారం టీటీడీ ఏడీ బిల్డింగ్‌ను విద్యార్థులు ముట్టడించారు. ఏఐఎసఎఫ్ ఆధ్వర్యంలో కాలేజీ నుంచి టీటీడీ ఏడీ బిల్డింగ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ రాస్తారోకో చేపట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఏఐఎసఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండి చలపతి మాట్లాడుతూ.. కొంతకాలంగా విజిలెన్స్ సిబ్బంది పెత్తనంపై కాలేజీ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఒకవేళ ఈ అంశంపై దృష్టి పెట్టి ఉంటే ఓ విద్యార్థి నిండు ప్రాణం కోల్పోయి ఉండేవారు కాదని అభిప్రాయపడ్డారు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌తోపాటు హాస్టల్ వార్డెన్లను తొలగించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జితేంద్రకుమార్ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ఒకరికి టీటీడీలో ఉద్యోగం ఇవ్వాలన్నారు. టీటీడీ విద్యాశాఖాధికారి భాస్కరరెడ్డి.. విద్యార్థుల వద్దకు వచ్చి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎసఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, నాయకులు చలపతి, ఉదయ్‌కుమార్, హరికృష్ణ, ఓంరాజ్, వినయ్, ప్రసాద్, సురేష్, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి సంఘాల మద్దతు**

ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలోనూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు టీఎన్‌ఎసఎఫ, ఏబీవీపీ, ఏపీ స్టూడెంట్ యూనియన్, బీసీ విద్యార్థి సంఘం, పీడీఎసవో తదితర సంఘాలు మద్దతు తెలిపాయి. ఆయా సంఘాల నాయకులు హేమంత్ రాయల్, రాఘవేంద్ర, భాస్కరయాదవ్, హేమాద్రి యాదవ్, ఆశ, గౌతమి, మహేంద్రనాయక్, తిరుమలేష్, నాగేశ్వరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఆందోళనకారుల వద్దకు టీటీడీ విద్యాశాఖాధికారి వచ్చి జేఈవోతో చర్చలకు ఆహ్వానించారు. అయితే, జేఈవోనే విద్యార్థుల వద్దకు రావాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం స్వీకరించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత వర్షంలోనూ విద్యార్థులు ఆందోళనను కొనసాగించారు. విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.

**ఏం జరిగింది?**

**- ఆరా తీసిన మంత్రి గుమ్మనూరు జయరాం**

జితేంద్రకుమార్ ఆత్మహత్యపై ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ, టీటీడీ అధికారులను కర్నూలు జిల్లాకు చెందిన మంత్రి గుమ్మనూరు జయరాం ఫోన్లో ఆరా తీసినట్లు సమాచారం. దీనిపై అధికారులు కలవరపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. విద్యార్థి ఆత్మహత్యపై వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాన్ని అధికారులు చేస్తున్నారన్న ఆరోపణలొస్తున్నాయి.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 04, డిసెంబరు 2023

## రాష్ట్రం కోసం త్యాగం చేసిన వీరుడు

నెత్తురుబొట్టు రాలకుండా, ప్రాణత్యాగం లేకుండా ఏ ప్రజా ఉద్యమం విజయం సాధించిన ఆనవాళ్లు లేవని చరిత్ర చెప్తున్నది. తెలంగాణ ఉద్యమాల కారా?న, పోరాటాల ఖిల్లా. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో వీరులు తమ రక్తాన్ని ధారపోస్తే తెలంగాణ కల సాకారమైంది. త్యాగాల పునాదుల మీద ఈ తెలంగాణ ఏర్పడ్డది. తొలి దశ ఉద్యమంలో 369 మంది ప్రాణాలు అర్పిస్తే, మలి దశ ఉద్యమంలో 1200 పైగా అమరులయ్యారు. మనం అమరుల భుజాలపై నిలబడి ప్రత్యేక తెలంగాణ శ్వాస పీలుస్తున్నాం. మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసుకున్న తొలి ఉద్యమకారుడు శ్రీకాంతచారి (ఆగస్టు 15, 1986 డిసెంబర్ 3, 2009). 3 డిసెంబర్ 2009 తెలంగాణ అంతటా విషాద ఛాయలు. పాట మూగపోయింది, గజ్జె కునుకు తీసింది. డప్పు మోగనంది. భవిష్యత్ తెలంగాణ యువ కిషోరం దివికేగి తెలంగాణ ఉద్యమానికి వెలుగుదారి చూపిండు. ప్రతీ తల్లి బిడ్డ శోకం పెట్టింద్రు. తల్లి తెలంగాణ వలవల ఏడ్చింది. ఆ వీరున్ని గన్న అమ్మ నాయినాల దుఃఖాన్ని ఆపడం ఎవరి తరం కాలేదు. ఏడ్చి ఏడ్చి కన్నీరు ఇంకిపోయింది. కరకర పొడిచే పొద్దును చీల్చుకుంటూ పొడిచేడు గ్రామంలో కాసోజు వెంకటాచారి, శంకరమ్మ దంపతుల పెద్ద కొడుకుగా 1986 ఆగస్టు15న శ్రీకాంతచారి జన్మించాడు. ఉమ్మడి నల్గొండ జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన వీరిది మధ్య తరగతి కుటుంబం. శ్రీకాంతచారికి రవీంద్రాచారి అనే తమ్ముడు ఉన్నాడు. తండ్రి వెంకటాచారి వ్యవసాయంతో పాటు వృత్తి పనులు చేసేవాడు. శ్రీకాంతచారి అందరి పిల్లలలెక్కనే ఆడుతూపాడుతూ, మస్తు హుషారుగా ఉండేటోడు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు పుట్టడంతో దోస్తులు నువ్వు అదృష్టవంతుడివి మనకు స్వాతంత్ర్యం రోజు పుట్టినవ్ అని అనే సరికి ఆ రోజు ప్రత్యేకత తెలుసుకునే సందర్భంలో భగత్ సింగ్, అంబేద్కర్, చంద్రబోస్ ఇలా ఎందరో యోధుల చరిత్ర చదివి స్ఫూర్తి పొందా డు. అందులోనూ నల్గొండ జిల్లాలో సాయుధ పోరాట ఉద్యమ నేపథ్యం ఉండటంతో ఆ వీరుల జీవితాలు తొందరగా వంటపట్టాయి. శ్రీకాంతచారి ఎవరు సాయం కావాలన్నా కాదనేవాడు కాదు. సమాజ సేవలో ఎప్పుడు ముందు వుంటూ, ఎల్లప్పుడూ సమాజం హితం కోసం తపించేవాడు.తాను దాచుకున్న డబ్బును పేదలు, స్నేహితుల కోసం ఖర్చు చేసేవాడు. ప్రాథమిక విద్యను మోత్కూరు, నకిరేకల్ గ్రామాల్లో అభ్యసించిన శ్రీకాంత్ ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కు వెళ్ళాడు. ఈ క్రమంలోనే తెలంగాణ స్థితిగతులను అధ్యయనం చేశాడు. తోటి విద్యార్థులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను చెప్తుండేవాడు. ఇలా శ్రీకాంతచారి విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్ర పోషించాడు. తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలను ముందుండి నడిపేవాడు. సెలవుల్లో ఇంటికి వెళ్లినా.. తెలంగాణ ధ్యాసే తెలంగాణ పాటలు పాడటంతో పాటు కవితలు రాస్తూ, గ్రామస్థులను చైతన్య పరిచేవాడు. ఒకసారి వెంకటచారి శ్రీకాంతచారి గురించి చెప్తూ 'ఎందుకు బిడ్డ, మంచిగా సదువుకొక రోజులు మంచిగా లేవు. ఈ ఉద్యమాలు మనకు వద్దు, కేసులు అయితై, పోలీసులు పట్కపోతరు. నీ సదువు ఏదో నువ్వు సదువు. ఎట్లా అయ్యేది ఉంటే గట్ల అయితది..' అంటే 'అట్ల కాదు బాపు. ఎవ్వరూ మనకెంది అంటే ఎట్లా చెప్పు.. మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో పోరాటం చేశారు, వారు కూడా మకెంది అనుకుంటే మనం ఇయ్యాల ఇట్ల ఉందుమ.. అంటూ భగత్ సింగ్ గురించి చెప్పిండు' అంటూ కన్నీరు పెట్టుకుండు వెంకటాచారి.. అప్పుడప్పుడే స్వరాష్ట్ర ఆకాంక్ష, మలిదశ ఉద్యమం ప్రతి బిడ్డకు చేరుతోన్న రోజులు. 2009 నవంబర్ 29న కెసిఆర్ ఆమరణ దీక్షకు దిగుతున్నట్లు మీడియా ద్వారా చెప్పిండు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్షస్థలికి పోతుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ అంతటా ఆందోళనలు, ఉద్యమాలు, నినాదాలతో రాష్ట్రం దద్దరిల్లింది. నిరసనలు ఉధృతమయ్యాయి. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అణచివేత కొనసాగించడం ప్రారంభించింది. ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు, అరెస్టులను చూసి శ్రీకాంత్ తట్టుకోలేకపోయాడు. ఆ ఉద్వేగంతో, మరుగతున్న రక్తంతో, ఆత్మగౌరవం కోసం కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన చావుతోనైనా ఈ ప్రభుత్వంలో చలనం తేవాలనుకున్నడు. తన శరీరంలో అణువణువు తెలంగాణ కోసం తపించే శ్రీకాంతచారి 2009 నవంబరు 29న హైదరాబాద్‌లోని ఎల్‌బినగర్ సర్కిల్లో కెసిఆర్ అరెస్టుకు నిరసనగా జరిగిన ధర్నాలో పాల్గొన్న శ్రీకాంత్ ఒంటిమీద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఆ మంటలు సైతం సలం కొట్టేలా మంటలు చెలరేగుతుంటే అగ్నికి ఆహుతి అవుతూ.."జై తెలంగాణ" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించాడు. తమ రాష్ట్రానికి న్యాయం చేయమంటూ అంబేద్కర్ విగ్రహాన్ని ఆకాలిన గాయాలతో వేడుకున్నడు. అక్కన్నే వున్న పోలీస్ సిబ్బంది, తోటి ఉద్యమకారులు వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేసి కామినేని హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం యశోదకు, రెండు రోజుల తర్వాత ఉస్మానియాకు తీసుకెళ్లారు. ఆ తర్వాత చివరగా అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3న రాత్రి తెలంగాణకు తీరని శోకాన్ని మిగిల్చాడు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడుతూ కూడా తెలంగాణ నినాదాన్ని వదలలేదు. బతికితే తెలంగాణ కోసం మళ్లీ చావడానికైనా సిద్ధమంటూ నినదించాడు. ఒకవేళ నేను చచ్చినా తెలంగాణ రాకపోతే మళ్లీ జన్మించి మళ్లీమళ్ళీ ప్రాణత్యాగం చేస్తా అని పిడికిలి బిగించి కన్నుమూశాడు. శ్రీకాంతచారి మంటల్లో కాలుతున్న దృశ్యాన్ని టివిల్లో చూసిన తెలంగాణ ప్రజల గుండెలు రగిలాయి. శ్రీకాంతచారి గుండె ధైర్యానికి మృత్యువు కూడా కన్నీరు కార్చింది. శ్రీకాంతచారి ఆత్మబలి దానం తెలంగాణ ప్రజానీకాన్ని కదిలించింది. యావత్ తెలంగాణ విద్యార్థులు, రైతులు, కార్మికులు, ఇలా సకల జనులు కదం తొక్కారు.. ఆ అమరుడు చూపెట్టిన దారిలో పోరాటాలు చేసి వారి ప్రాణాల్ని సైతం అర్పించి. అమరులు ఉడుకుతున్న తమ గుండెల్ని తీసి మన చేతిలో పెట్టి, భవిష్యత్ తరాలకు ఉద్యమ స్ఫూర్తిని పంచి, వారు కలలుగన్నా తెలంగాణ సాకారం అయిందా అని పైనుంచి చూస్తున్నారు!?

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# జల జగడాలకు స్వస్తి పలకాలి

## సీమ ప్రజల సాగు, తాగు నీరు లభించేనా ?

తెలంగాణలోని అందరూ పోలింగ్‌లో బిజీగా ఉంటారని భావించిన ఏపీ నీటి పారుదల అధికారులు ప్రాజెక్టులోని తమ భాగాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఏపీ పోలీసులు అదనపు బలగాలను ప్రాజెక్టు ప్రాంతానికి తరలించడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆసక్తికరమైన విషయ మేమి టంటే, తెలంగాణ పోలీసులు ఏపీ పోలీసులను ప్రాజెక్ట్‌కి వెళ్లనివ్వకుండా ప్రాజెక్ట్ కంట్రోల్ రూమ్‌కు తాళం వేశారు. దాదాపు అరగంట పాటు ఇరు రాష్ట్రాల పోలీసులు మధ్య వాగ్వివాదం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న నాగార్జున సాగర్ ఏపీ, తెలంగాణా రాష్ట్రాలకు సాగునీరు, తాగునీరు, విద్యుత్ అవసరాలను తీరుస్తోంది. ఏపీ పోలీసులు తమ సహచరులను శాంతింపజేసేందుకు ప్రయత్నించి, సమస్య శాంతియుతంగా పరిష్కరించాలని అభ్యర్థించారు. ప్రాజెక్టులో తమ భాగస్వామ్యాన్ని తమ ఆధీనంలోకి తీసుకునే హక్కు ఏపీకి ఉందని, తెలంగాణ తమ హక్కులను కాలరాయడానికి వీల్లేదని వివరించారు. తెలంగాణ పోలీసులు కదలడానికి నిరాకరించడంతో, ఏపీ పోలీసులు లాక్ సెన్సార్లను బలవంతంగా పగులగొట్టి, నీటిపారుదల అధికారులను ప్రాజెక్ట్ కంట్రోల్ రూమ్‌లోకి తీసుకెళ్లారు. ఏపీ 14-26 గేట్లను ఆధీనంలోకి తీసుకున్నారు, వాహనాల రాకపోకలను నిరోధించడానికి బారికేడ్లను ఏర్పాటు చేశారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నియంత్రణను కోరిన ఏపీ, తెలంగాణ నిరాకరించింది. డ్యామ్ 13వ గేట్ వరకు డ్యామ్ తమదని, అక్కడ ముళ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డును మూసి వేశారు. దాంతో రాకపోకలు నిలిచిపోయాయి. డ్యామ్‌పై విధులు నిర్వహించే సిబ్బంది 13వ గేట్ దాటి అటువైపు ఉన్న తెలంగాణ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లలేకపోయారు. తెలంగాణ పోలీస్ అధికారులు వచ్చి పరిస్థితిని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డ్యామ్ నిర్వహణ అంతా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది. ఆంధ్రా సర్కారుకు ఆ బాధ్యత లేదు. కృష్ణా రివర్ బోర్డు సూచించిన నీటి వాటాల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు డ్యామ్‌లోని నీటిని వినియోగించుకుంటాయి. ఈ నీటి వినియోగం విషయంలో పలుమార్లు ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వివాదాలు చోటుచేసుకున్నాయి. ప్రాజెక్టు నుంచి నీటిని పంచుకోవడంలో రెండు రాష్ట్రాల మధ్య తరచూ వివాదాలు తలెత్తుతున్న నేపథ్యంలో ప్రాజెక్టుపై పూర్తి నియంత్రణను చేపట్టాలని కేఆర్ఎంబీని ఏపీ అభ్యర్థిస్తోంది. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు ఇతర ప్రయోజనాలను మూడు సంవత్సరాల క్రితం కేఆర్ఎంబీకి అప్పగించాలని రెండు తెలుగు రాష్ట్రాలను కోరుతూ కేంద్రం కూడా నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రాజెక్టు అప్పగింతకు ఏపీ సుముఖత వ్యక్తం చేసినా, నియంత్రణను వదులుకునేందుకు తెలంగాణ నిరాకరించింది. రెండు రాష్ట్రాల్లోని కరువు పీడిత ప్రాంతాల నీటిపారుదల అవసరాలను తీర్చడానికి




శ్రీశైలం తో పాటు రెండు ముఖ్యమైన అంతర్రాష్ట్ర ప్రాజెక్టులలో నాగార్జున సాగర్ ఒకటి. ఏది ఏమైనప్పటికీ, తెలంగాణ తరచుగా విద్యుత్ ఉత్పత్తికి నీటిని వినియోగించుకోవడం తో శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ అవుతోంది, నాగార్జున సాగర్ మాత్రమే పెద్ద వనరుగా మిగిలిపోయింది. ఇన్నాళ్లు మౌనంగా ఉండి పోలింగ్ రోజున ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాలు ఎందుకు గొడవకు దిగడం అర్థం కావడం లేదు. "చంద్రబాబు హయాంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టారు. మేం అధికారంలోనికి వచ్చాక ఆ పరిస్థితి పూర్తిగా మారింది. ప్రతి ప్రాజెక్టులో కెనాల్ క్యారీయింగ్ కెపాసిటీని పెంచాం. ప్రాజెక్టుల భూసేకరణకు, ఇతర అవసరాలకు కావాల్సిన నిధులను విడుదల చేశాం"- ఇవీ రెండు నెలల కిందట డోన్ బహిరంగ సభలో సీఎం జగన్ చెప్పిన మాటలు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే సాగునీటి ప్రాజెక్టుల కథ తీరని వ్యథగా మారింది. పలు ప్రాజెక్టులు సర్కారు నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాజెక్టులు శంకుస్థాపన దశ దాటి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గత ప్రభుత్వ హయాంలో మొదలై, చివరి దశలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నాలుగున్నరేళ్ల సమయంలో ప్రభుత్వం కనీసం ప్రయత్నించలేదు. ఇక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పూర్తికాని ఆయా ప్రాజెక్టులకే సీఎం జగన్ హడావుడిగా ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువులు కుంటలు, తలపిర్లు, ఊటలు, కాలువలు, వంకలు మరచి రెండు దశాబ్దాలు అవుతుంది. వంకలు సప్లయ్ ఛానెల్స్ లో ఇసుక తోడడం వలన వంక క్రిందికి పోయి చెరువులు మైదానాలను తలపిస్తున్నాయి. చెరువులకు చేరాల్సిన నీరు గ్రామాల్లో, పట్టణాలలోకి చేరుతున్నది. దీనికి తోడు అధికారుల నిర్లక్ష్యం. మనకు ఉన్న చెరువులు, వాటర్ బాడీస్, నీటి తీరువ, చెరువుల సామర్థ్యం, చెరువుల గట్లు పటిష్టం చేయడం, చెరువుల పరిరక్షణ చర్యలు లేకపోవడం, నీటి యాజమాన్య పద్ధతులు పూర్తిగా విస్మరించడం వలన తీవ్ర అనర్థాలకు దారి తీస్తుంది. మైనర్, మేజర్ ఇరిగేషన్ శాఖలో సిబ్బంది లేక ఉన్న సిబ్బంది కేవలం ప్రధాన కార్యాలయాలకు పరిమితం కావడం, నీటి యాజమాన్య పద్ధతులు, గొలుసు చెరువుల నిర్మాణం గురించి తెలియక పోవడంతో విపత్తులు ఎదుర్కొంటున్నారు. రాయలసీమ దుర్భిక్ష నివారణ మిషన్ పేరుతో వైసీపీ ప్రభుత్వం 23 ప్రాజెక్టులు చేపట్టింది. దీనిలో భాగంగా కుందూనదిపై కోవెలకుంట్ల సమీపంలో జొలదరాశి రిజర్వాయర్, చాగలమర్రిలో రాజోలి రిజర్వాయర్ నిర్మాణాలకు రూ.1758 కోట్ల అంచనా వ్యయంతో 2019 డిసెంబరులో సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం మానేసింది. నిధుల విడుదల ఊసే మరిచిపోయింది. అయితే, ఎన్నికల ఏడాది కావడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేవలం రూ.70 లక్షలను కేటాయించింది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా సిద్దేశ్వరం అలుగు నిర్మాణం జరగడం లేదు, కృష్ణా, తుంగభద్ర నదులలో నీరు ఉన్నా ప్రతియేటా రాయలసీమ కరువు తప్పడం లేదు. ప్రభుత్వాలు బూటకపు వాగ్దానాలకే పరిమితమయ్యారు. వర్షాలు సక్రమంగా లేనప్పుడు కేసీ చివరి ఆయకట్టు రైతులకు నీరందించేలా నంద్యాల జిల్లా అలగనూరు వద్ద 2.965 టీఎంసీల సామర్థ్యంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి ఎన్టీఆర్ 1985లో శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత 1999లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో రూ.59.7 కోట్లతో రిజర్వాయర్ నిర్మాణాన్ని ప్రారంభించారు ఎట్టకేలకు 2005లో నిర్మాణాన్ని పూర్తి చేశాయి. నిర్మాణ లోపాల కారణంగా రిజర్వాయర్ బండ్ సుమారు 100 మీటర్ల మేర కుంగింది. 2019లో వైసీపీ ప్రభుత్వం రూ.20 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టింది. నాసిరకం పనుల వల్ల రిజర్వాయర్ మరింత ప్రమాదంలో పడే అవకాశముందని నిపుణులు హెచ్చరించడంతో బండ్‌ను ఆధునికీకరించేందుకు 2021లో అధికారులు రూ.3.07 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. బండ్ కుంగిన చోటే కాకుండా, మిగతా చోట్ల కూడా కుంగిందని, బండ్ మొత్తాన్ని ఆధునికీకరించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో సంబంధిత అధికారులు రూ.25.08 కోట్లతో ప్రభుత్వానికి మరోసారి ప్రతిపాదనలు పంపించారు. గత నాలుగేళ్లుగా అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు నిధులు విడుదల చేయలేదు, దీంతో రిజర్వాయర్ ఒట్టిపోయింది. రాయలసీమలోని ఎనిమిది జిల్లాలలో సిద్దేశ్వరం అలుగు ఉద్యమం స్ఫూర్తితో చట్టబద్ధ నీటిహక్కుల సాధనకు ప్రజా ఉద్యమం చేసి సిద్దేశ్వరం అలుగు సాధించే వరకు పోరాడాల్సిన అవసరం ఉంది . గ్రామ, మండల, జిల్లా స్థాయిలలోని అన్ని రైతుసంఘాలు మరియు ప్రజాసంఘాల సమన్వయంతో ఉద్యమస్ఫూర్తి చాటి పట్టణాలలోని ప్రజలను త్రాగునీటి పరిష్కారానికి రాయలసీమ సాగునీటి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుతూ ముందుకెళ్లాలి.

**డా. యం. సురేష్ బాబు,**

# లాలిపాట..

'ఎదగాలి ఇంతకు ఇంతై ఈ పసికూన/ ఏలాలి ఈ జగమంతా ఎప్పటికైనా/ మహరాజులా జీవించాలి నిండు నూరేళ్లు' అంటూ తన బిడ్డ నూరేళ్లు బతకాలని, జగమంతా ఏలాలని కోరుకుంటున్న తల్లి మనసును ఆవిష్కరిస్తాడొక కవి. నిజానికి ఏ తల్లి అయినా ఇదే కోరుకుంటుంది. తన లాలిపాటలో ఎందరో వీరులను, అద్భుత ప్రపంచాన్నీ పరిచయం చేస్తుంది. ఆ తల్లి పాడే లాలిపాట ధ్వని చాలా లోతైనది. ఇది ప్రకృతి అంతా పరుచుకున్న దృశ్యరూపం. 'యుద్ధం విలాపాలను, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమం గురించి మనం విలపించాలి. కానీ, భారీ స్థాయిలో విధ్వంసం ఎదుర్కొంటున్న గాజా పిల్లలు అత్యంత ప్రమాదకరంగా వున్నారని లాలిపాటలు పాడదాం. అది వారి జీవితాలకు, కలలకు రక్షణవుతుంది. స్థానభ్రంశం చెందినా, అజ్ఞాతవాసం చేయాల్సివచ్చినా లాలిపాట వారిని సొంతగడ్డకు చేర్చుతుంది. చిన్ననాటి జ్ఞాపకాలను సజీవంగా వుంచుతుంది. సుస్థిర పాలస్తీనా భవిష్యత్తుకు హామీగా వుంటుంది. పాలస్తీనా శరీరమైతే, గాజా పిల్లల మెరిసే కళ్లు. పాలస్తీనా ఒక పాట అయితే, గాజా ఒక లాలిపాట. పాలస్తీనా వలసవాద వ్యతిరేక పోరాటమైతే, గాజా దాని చివరి సహనం. జీవితం-మరణం మధ్య వేలాడుతున్న విరామంలో గాజా మన కాలపు లాలిపాట. పాలస్తీనా కోల్పోయిన శరణార్థుల ఇంటి రూపకం. గాజా అనేక జీవితాల ప్రతిఘటన యొక్క ఆశ' అంటూ- పాలస్తీనా తల్లుల హృదయఘోష ఈ లాలిపాట.పాలస్తీనా ఓ నెత్తుటి ప్రవాహం.సొంత గడ్డ మీదే శరణార్థులుగా మిగిలిపోయిన దైన్యం వారిది. మాతృభూమిపై మమకారం, తిరిగి



దక్కించుకోవాలనే పట్టుదలతో ఎన్ని దెబ్బలు తిన్నా%ॉ% త్యాగాలు చేస్తూ పోరాడుతున్నారు. 'ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం/ నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అంటాడు శ్రీశ్రీ. శత్రువుది సామ్రాజ్యవాద బలాన్ని దన్నుగా చేసుకున్న కండకావరం అయితే, పాలస్తీనియులది ఆత్మస్థైర్యం. పొరుగు దేశాల్లో తలదాచుకొంటూ దేశం కోసం పోరాటం చేయడం పాలస్తీనా ప్రజలకే సాధ్యం. కాళ్ల కింద నేల ఉంటే నిలదొక్కుకొని, నిలబడి పోరాటం చేయొచ్చని, విజయం సాధించవచ్చని చైనా, వియత్నాం ప్రజలు నిరూపించారు. కానీ, పుట్టిన గడ్డపై నిలువ నీడలేక, కాళ్ల కింద నేల కోసం, అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాడాల్సిన రావడం చరిత్రలో అత్యంత విషాదం. వీరిది ధర్మాగ్రహం. ఏండ్ల తరబడి కొనసాగుతున్న అణచివేతకు ప్రతిఘటన. ఈ ప్రతిఘటన లాలిపాట రూపంలో పాలస్తీనా అంతటా ప్రతిధ్వనిస్తుంది. తల్లిదండ్రులను కోల్పోయిన నవజాత శిశువులను, కాళ్లు, చేతులు కోల్పోయిన చిన్నారులను, శిథిలాల మధ్య శకలంలా చిక్కి రక్తమోడ్చుతున్న శరీరాలను మేల్కొలుపుతుంది. మాతృభాష మీద, మాతృభూమి మీద మమకారాన్ని రగుల్కొల్పుతుంది. అందుకే అక్కడి బిడ్డలు ఉగ్గుపాలతోటే ప్రతిఘటనను లాలిపాటగా ఒంటబట్టించుకుంటారు. కొనఊపిరి వున్నా మాతృభూమి రక్షణ కోసం ప్రాణాలను ఉగ్గబట్టుకుంటారు. లాలిపాట-తల్లి, బిడ్డ, అమ్మమ్మ మధ్య పెనవేసుకున్న ఓ రాగ బంధం. యుద్ధంలో ఇద్దరు నిశ్శబ్ద బాధితులు - మహిళలు, పిల్లలు. ఈ కారణంవల్లే%ॉ% లాలిపాట యొక్క ప్రతిఘటన అంత తీవ్రంగా వుంటుంది. అది మరణంలో కూడా చనిపోవడానికి నిరాకరిస్తుంది. పాలస్తీనా ప్రజల మనుగడలో, అస్తిత్వంలో, మాతభూమిలో నిలువ నీడ కోసం సాగించే పోరాటం ప్రతిఘటన రూపం. సామ్రాజ్యవాదం చేసిన గాయాలను భరించి, ప్రతిఘటించే శక్తులుగా పాలస్తీనాలోని ప్రతి తల్లీ లాలిపాట పాడుతోంది. అక్కడ ఎగసే ధూళిలో, చిందే రక్తంలో ధ్వనిస్తుంది. అనాథలైన తన బిడ్డలను మాతృభూమి సాధనకు సన్నద్ధమవ్వమంటుంది. 'అతను ఎన్నుకున్న బాట/ అందరికీ వెలుగు బాట/ అటు చూడండి పాలస్తీనా దేశభక్తుణ్ణి/ బతుకుతూనే, ప్రాణాలు విడుస్తూనే/ నిటారుగా నిలబడ్డవాడు/ పోరాడుతూనే వాస్తవం గ్రహిస్తాడు/ పోరాడుతూనే రేపు గురించి కలలు కంటాడు' అంటాడు విలియం రెవేలి. కళ్ళ ముందే శత్రువు తన పిల్లల్ని నిలువునా చీరేస్తూంటే, తన ఇల్లు కనుమరుగైందని తెలిసి కూడా నిటారుగా నిలబడి పోరాడతాడు. 'ఓ అన్యాయమా!/ నా కన్నీళ్ళు- భయం వల్ల వచ్చింది కావు/ నా కన్నీరు- మాతృదేశం కోసం' అని 1937 నాటి పాలస్తీనా 'ఖైదీ గీతం' నేటికీ పోరాట స్ఫూర్తినిస్తూనే ఉంది. ఎందరో తల్లుల గర్భశోకం లాలిపాటై జ్వలిస్తూనే వుంటుంది.

# రైతులు, ప్రజలు అధికారుల సూచనలు పాటించాలి: కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరం, డిసెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) :తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు రైతులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఆదివారం పాలకొల్లు మండలంలోని శివదేవుని చిక్కాల, బల్లిపాడు, దగ్గులూరు, తిల్లపూడి, వెలివెలి, లంకలకోడేరు గ్రామాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. కళ్ళాలలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి వెంటనే ఆర్బికేలకు తరలించి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తలింపులో అలసత్వం వహించే అధికారులపై చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. బంగాళాఖాతంలో తుఫాను బలపడిన కారణంగా జిల్లాలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇప్పటికే కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధి కారులు క్షేత్రస్థాయిలో వుండి త్వరితగతిన ధాన్యం రవాణా ను పర్యవేక్షించాలన్నారు. ఆర్బికేలలో ధాన్యం కొనుగోలు కు బ్యాంకు గ్యారంటీలు, ట్రక్ షీట్ల కోసం వేచివుండరాదని అన్నారు. రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా రానున్న 24 గంటల్లో తీవ్రవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిందని ధాన్యాన్ని ఆర్బీకేలకు తరలించడం లేదా జాగ్రత్తపరచుకోవడంగాని చేయాలని అధికారులు రైతులకు పూర్తి సహాయ సహకారాలను అందించాలని ఆదేశించారు. జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు, ఆచంట, యలమంచిలి మండలాలపై తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికారుల ఆదేశాలను తప్పక పాటించాలని అధికారులు గుర్తించిన లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని కలెక్టర్ అన్నారు. సూచించారు. వైద్యాధికారుల సూచనల మేరకు గర్భిణీ స్త్రీలు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చేరాలన్నారు. సముద్రంలో అలల తాకిడి ఎక్కువగా ఉన్నందున తీర ప్రాంతానికి ఎవరు వెళ్లకుండా అధికారులు, పోలీసులు కట్టడి చేయాలని అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూముకు సమాచారం అందించాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో తుఫాన్ నష్టాన్ని ఎదుర్కోవడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, పాలకొల్లు తహసిల్దార్ సిహెచ్ పెద్దిరాజు, ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి శామ్యూల్ జాన్సన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# గంజాయి పట్టివేత



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా, కాకినాడ నార్త్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధి లో ది. 02.12.2023 సాయింత్రం సుమారు 5.00 గంటలకు, కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామ పరిధిలోని తిమ్మాపురం వై-జంక్షన్ వద్ద 50 కేజీ ల గంజాయి స్వాధీనం మరియు ఒక ముద్దాయి అరెస్ట్, సీజ్ చేయబడిన గంజాయి విలువ సుమారు రూ. 1,00,000 /- (అక్షరాల ఒక లక్ష రూపాయిలు) విలువైన గంజాయి మరియు ఒక ఆండ్రోయిడ్ మొబైలు ఫోన్, ఒక మహీంద్రా బోలెరో వాహనము స్వాదీనం. మొత్తం స్వాదీనం చేసుకొన్న నేరపు సొత్తు విలువ సుమారు సుమారు రూ. 3,50,000/- (అక్షరాల మూడు లక్షల ఏబయి వేల రూపాయులు). ఎమ్. రవి ప్రకాష్, ఐపిఎస్, కమిషనర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి వారికి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, శ్రీ కె. ఎమ్. మహేశ్వర రాజు, ఐపిఎస్, ఎస్పి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, మంగళగిరి మరియు శ్రీమతి పి. శ్రీదేవి, డిప్యూటీ కమిషనర్ (క్రైమ్), స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, మంగళగిరి వారి దిశా నిర్దేశాల ప్రకారం, డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, సెబ్, కాకినాడ జిల్లా, శ్రీ పి. శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో శ్రీ సి. ఎచ్. అజయ్ కుమార్ సింగ్, ఇన్ చార్జ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సుపెరిటెండెంట్, %బాజుదీ%, కాకినాడ, శ్రీ పి. సునీల్ కుమార్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, సెబ్, కాకినాడ, శ్రీ కె. రామ్మోహన రావు, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, కాకినాడ నార్త్ మరియు వారి సిబ్బంది ఎంతో నేర్పుగా వ్యవహరించి, బోలెరో వాహనం యొక్క బోయినెట్ నకు ఇంజిన్ కి మద్య బాగం మరియు వాహనం అడుగు బాగం లో వాహన పొగ గొట్టం చుట్టూ బయటకు కనపడ కుండా అమర్చుకొని రవాణా చేయుచున్న 25 గంజాయి పాకెట్ లను, గంజాయి రవాణా చేస్తున్న అనకాపల్లి జిల్లా కు చెందిన పతివాడ రవి కుమార్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 50 కేజీ ల గంజాయి మరియు అతను గంజాయి తరలించ టానికి ఉపయోగిస్తున్న మహీంద్రా బోలెరో %ఝా 31 ఱ% 5614 ఫోర్ వీలర్ వాహనంను ఒక ఆండ్రోయిడ్ స్మార్ట్ ఫోన్ ను స్వాదీనం చేసుకొని, కాకినాడ నార్త్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. గంజాయిని వాహనం తో సహ పాడేరు లోని రాము అనే వ్యక్తి పతివాడ రవి కుమార్ ద్వారా కాకినాడ లో రాహుల్ అనే వ్యక్తి కి చేర వేయు చుండగా, అతనిని తిమ్మాపురం గ్రామ పరిధి లోని వై జంక్షన్ వద్ద సెబ్ సిబ్బంది పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగినది. స్వాదీనం చేసుకొన్న గంజాయి, వాహనం, ఫోన్ ల యొక్క మొత్తం విలువ సుమారు గా రూ. 3,5 0,000/- (అక్షరాల మూడు లక్షల ఏబయి వేల రూపాయులు) ఉండునని, అలాగే ఈ కేసులో గంజాయి సరపరా చేస్తున్న మరియు కొనుగోలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఈ కేసు లో ముద్దాయిలు గా గుర్తించి కేసు దర్యాప్తు చేస్తున్నామని, పట్టుబడ్డ రవి కుమార్ ను కోర్టు లో హాజరు పరిచి జుడీష్యల్ రేమండ్ కు తరలిస్తున్నామని తెలియ జేశారు. ఈ కేసు ను ఎంతో చాక చక్యం గా పట్టుకొన్న %బాజుదీ% సిబ్బందిని జిల్లా %బ్రా% శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపిఎస్ మరియు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, సెబ్ కాకినాడ జిల్లా, శ్రీ పి. శ్రీనివాస్ అభినందించారు.

# లోకేశ్ పాదయాత్ర 17న ముగింపు?

## భీమిలిలో భారీ బహిరంగ సభ
## హాజరుకానున్న చంద్రబాబు, పవన్
## సభ కోసం నాలుగైదు ప్రాంతాల ఎంపిక
## విశాఖ జిల్లా టీడీపీ నేతల భేటీలో చర్చ



విశాఖపట్నం, డిసెంబరు 3: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ తన యువగళం పాదయాత్రను ఈ నెల 17వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో ముగించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పాల్గొంటారు. సభకు భారీగా జనం హాజరయ్యే అవకాశం ఉండడంతో టీడీపీ నేతలు తగిన స్థలం చూస్తున్నారు. రుషికొండ ఐటీ సెజ్‌కు ఆనుకుని ఎస్‌సీసీకి ఇచ్చిన భూములు, కొమ్మాదిలోని ఓజోన్ వ్యాలీ, జిల్లా శివారు రాజాపులోవతోపాటు ఆనందపురం ప్రాంతంలో మరో రెండు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశ?ంలో పాదయాత్ర, ముగింపు సభపై చర్చించారు. ఆరో తేదీ సాయంత్రం పాదయాత్ర అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రవేశిస్తుంది. ఆ జిల్లాలో పాదయాత్ర ముగించుకుని ఈనెల 12వ తేదీన లోకేశ్ పెందుర్తి నియోజకవర్గంలోని భరణికాన వద్ద విశాఖ జిల్లాలో ప్రవేశిస్తారు. అక్కడ నుంచి గాజువాక, విశాఖ పశ్చిమ, దక్షిణ, ఉత్తరం, తూర్పు నియోజకవర్గాల మీదుగా 17న భీమిలి నియోజకవర్గంలోకి అడుగుపెడతారని అంటున్నారు. ముగింపు సభ విజయవంతానికి ప్రణాళిక రూపొందించి, అమలు చేయాల ని నేతలు నిర్ణయించారు. సమావేశంలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, ఉత్తరాంధ్ర పరిశీలకుడు దామచర్ల సత్య పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్‌లో కౌంటర్ల ఎటాక్‌లు ...





కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ రూరల్.. జనసేన పుల్లా శ్రీను( చైర్మన్ శ్రీను) కామెంట్స్ ...కొంత మంది నాయకులు జనసేన పార్టీ పంతం నానాజీ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు....పంతం నానాజీ పైన అనుచిత వ్యాఖ్యలు చెయ్యడానికి ఏ అర్హత ఉంది వైసీపీ నాయకులు పుల్లాచందుకీపంతం నానాజీ మొదట నుండి కాంగ్రెస్ నుండి జనసేన పార్టీ లో చేరారు..అలాంటి నాయకుడు పైన సర్పవరం గ్రామం లో వార్డు నెంబర్ గా.. గెలవలేని పుల్ల చందు కామెంట్ చెయ్యడం హాస్యంగా ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో. ఉన్నప్పుడు.. ఎమ్ ఎల్ ఏ కన్నబాబు గారు పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పుల్లా చందుఅంతే కాకుండా..తెలుగుదేశం పార్టీ హయాంలో వైసీపీ జండా కనిపిస్తే బాగోదు అంటూ కార్యకర్తలను బెదిరించిన నాయకుడు పుల్లా చందుకురసాల కన్నబాబు గారు అధికారంలో లేకున్నా ఆయనితో ఉన్నాము నేను గాని పుల్లా కోటేశ్వరరావు గాని..మాకు ఎటువంటి న్యాయం చెయ్యలేదు ఎమ్ ఎల్ ఏ కన్నబాబునాకు సివిల్ సప్లైయి చైర్మన్ పదవి.. నాకు ఎమ్ ఎల్ ఏ కన్నబాబు గారి వలన రాలేదు.. సజ్జల దయ వలన వచ్చింది అని.. అందరి దగ్గర చెప్పిన మహిళా నాయకురాలు జమ్మలమడుగు గారు కూడ.. జనసేన నాయకులు పంతం నానాజీ గారిని కామెంట్స్ చెయ్యడం ఏమిటోశనివారం.. తాడేపల్లి వెళ్ళి సోమవారం కాకినాడ రూరల్ వస్తారు. ఇక్కడ జరిగే పరిణామలు పరిస్థితిలుపైన ఎమ్ ఎల్ ఏ కన్నబాబు పైన పూసగుచ్చి సజ్జల గార్కి మీరు చెప్పుతారు మీరు ఆ విషయం వైసీపీ నాయకులకు కార్యకర్తలకు అందరికి తెలుసుఈ రోజు. కనీసం వార్డ్ నెంబర్ గెలవలేని వ్యక్తి ఆరోపించడం...ఆయన బాగోతం ఏంటి అంటే...తెలుగుదేశం పార్టీ లో సభ్యత్వం తీసుకోకుండా ఎం.పి.పి గా మండలాన్ని శాసించాడు ..నిన్న తెలుగుదేశం పార్టీ నారా లోకేష్ యువగళం కీ..పుల్ల చందుతో తిరిగే ఒక నాయకుడు 100 మందిని తీసుకోని వెళ్ళారు.. పగలు.. వైసీపీ రాత్రి ఇంకో పార్టీ.తో మంతనాలుతల్లి నీ కూడా వార్డ్ నెంబర్ గా...గెలిపించుకోలేని వ్యక్తి పుల్లా చందు. అలాంటి వ్యక్తి. చందు. అలాంటి .వ్యక్తిని ..కన్నబాబు బుజాల మీద మోస్తున్నారు...కన్నబాబు గారు అధికారంలేనప్పుడు కూడ ఆయన వెంట ఉన్నా వాళ్ళను కాదని.. మధ్యలో.తనలబ్దికోసం వైసీపీ పార్టీ లోకి వచ్చిన పుల్లా చందు కీ.. ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం నచ్చక పోవడం తో.. మేము పార్టీ నుండి బయటకి వచ్చానుపుల్లాచందు తను చేసిన పనుల్లో బిల్లులు.కోసం వైసీపీపార్టీ లోకి వచ్చారు..అలాంటి వ్యక్తి.. జనసేన నాయకులు పంతం నానాజీ పైన అనుచిత వ్యాఖ్యలు చేసే అర్హత ఉందాసర్పవరం గ్రామ పంచాయతీ పరదిలో ఎవరైనా లే అవుట్ లు వేస్తె..మీకు కమిషన్ ఇవ్వాలి... ఆ కమిషన్ ఎవరికీ ఇవ్వాలి అని వసూలు చేస్తున్నారు.. లే అవుట్ వేస్తె... నార్త్ ఈస్ట్ ముక్కలు మీ పేరు మీద లేకపోతే బంధువులు పేరు మీద రాయాలి అని ఒత్తిడి చేస్తారు..గంగనపల్లి డ్రైనేజీ మీద ప్రవైట్ వంతెనలు వేసి మరి రియల్ఎస్టేట్ వ్యాపారలు చేయున్తున్న కమిషన్లు తీసుకోని2012 నుండి కన్నబాబు గారితో మేము ఉన్నాము. అప్పుడు పుల్లా చందు ఎక్కడ ఉన్నారు.ఎమ్ ఎల్ ఏ కన్నబాబు గారు మీద ఎందుకు అంత ప్రేమ పుట్టికొచ్చింది పుల్ల చందు అనే వ్యక్తికీ సర్పవరం గ్రామం లో.. రోడ్ల మీద రోడ్లు వేసి. చేసిన పనులు మీద మళ్ళీ పనులు చేసినట్లుగా చూపించి బిల్లులు తీసుకుంటున్నారు. సచివాలయంమీద వచ్చిన 20 లక్షల ఎక్కడ పెట్టావ్...పంచాయతీ నిధులు తో కొన్నా.. 20 కరెంట్ స్తంభాలు.. ఆయనకీ నచ్చిన వారికీ ఇంటి దగ్గర వేసిన వ్యక్తి చందుకాకినాడ రూరల్సూర్యారావుపేట పంచాయతీ పరదిలో 130 సర్వే నెంబర్లు మర్చి కోట్లు రూపాయిలు కాజేశారు.. ఇది వాస్తవం కాదా. (2 ఎకరాల 14 సెంట్లు...భూమి..)అధికారం ఉన్నా.. లేకున్నా కన్నబాబు గారి వెంట.. ఉండి..పుల్ల కోటేశ్వరావు.. కోట్ల రూపాయలు పొగట్టుకున్నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో కూడ..అయిపోయిన పనులకు... ఎం.పి.పి గా ఉంది చేసిన పనుల్లో బిల్లు 60 లక్షలు బిల్లులు... కాజేశారు అంట.. నిజమేనా..వైసీపీ పార్టీ నుండి పంచాయతీ ఎన్నికల్లో.. ఎమ్ పి టి సి పోటిల్లో.. పోటీ చేస్తారు... ఎందుకు ఆలా జరిగింది.. కన్నబాబు గారు ఆలా జరగకుండా చెయ్యలేక పోయారు ఇప్పుడు నుండి.. మా జనసేన నాయకులు పంతం నానాజీ గారుకాకినాడ రూరల్ లో జరిగే అవినీతి పైన.. ప్రతి రోజు మాట్లాడుతాము..నీవు ఏమి చేస్తావో చేసుకో... మీరు చేసిన అవినీతిలు పైన చర్చకు సిద్ధమా.. సర్పవరం గ్రామం లో ఎక్కడ అయినా మేము సిద్ధం..


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్ దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

కావలెను
స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana. Email : snehamacsltd@gmail.com

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

## దివ్యాంగులకు ఆత్మస్థైర్యం, మనోధైర్యం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు.

**731 మంది దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాల పంపిణీ. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి.**



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్:కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సమగ్ర శిక్షణ ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లిసామాజిక అధికారిత శివిర్‌లి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం మనోధైర్యం నింపే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని రానున్న కాలంలో వారి అభ్యున్నతకు మరింత పాటు పడుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా వికలాంగుల కోసం12 రకాల పరికరాలను భారత్ ప్రభుత్వం సహకారంతో కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 731 మందికి వివిధ రకాల ఉపకరణాలను పంపిణీ చేశారు ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో 90 లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులు తోటి భారతదేశ చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ కడప జిల్లాలో దివ్యాంగుల ముఖాలలో చిరునవ్వే ప్రాధాన దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గతంలో కొద్దిమందికే ఉపకరణాకు ఇచ్చేవారని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ప్రభుత్వంలో వేలాదిమంది దివ్యాంగులకు ఇలాంటి ఉపకారణాలు ఇవ్వడం ఇది ఒక చరిత్రని వీటిని సద్వినియోగం చేసుకొని జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని దివ్యాంగులును ఉద్దేశించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేట్ చైర్మన్ రమణమ్మ, మున్సిపల్ అధ్యక్షుడు సుందరరామిరెడ్డి , మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకుడు బంగారు శీనయ్య బద్వేలు జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు సహాయం అందించిన తెదేపా.జన సేన నాయకులు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 3. మండలం తంటికొండ గ్రామంలో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నక్క చక్రయ్య ఇల్లు కాలిపోయినది. అందులో నక్క చక్రయ్య గదిలో ఉండిపోయారు. వారిని తంటి కొండ గ్రామ ప్రజలు ప్రాణాలతో రక్షించారు. వారిని వారి కుటుంబాన్ని తెలుగుదేశం జనసేన పార్టీలు నాయకులు పరామర్శించి వారికి 7,000 రూ. నగదును, బియ్యం బస్తాను అందించారు. ఈ కార్యక్రమంలో బద్దిరెడ్డి అచ్చన్న దొర, బద్దిరెడ్డి బాబి మిరియాల గాంధీ. తోట వీరబాబు, బదిరెడ్డి రవి గారు మలిరెడ్డి సిరి , గడ్డం బాబు. చింతల నాగు. గండిపూడి శ్రీధర్ .పల్లా నరేష్ , మల్ల అప్పాజీ , నాగం వెంకటపతి, కొలతలు చిట్టిబాబు, బద్దిరెడ్డి మునేశ్వరరావు పాల్గొన్నారు

## పార్టీకి నిబద్ధత గల కార్యకర్తలే బలం - ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. జగన్ మరో సారి ముఖ్యమంత్రి కావాలని విశాఖపట్నం నుండి తిరుపతికి గాలి గణేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న డా. వై యస్ ఆర్ అమరజ్యోతి స్టూడెంట్స్ అండ్ యూత్ ఫోర్స్ వారిని ఈరోజు జగ్గంపేట శ్రీ చైతన్య స్కూల్ ఎదురుగా పాదయాత్ర చేసున్న వారిని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం అసెంబ్లీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ స్వాగతం పలికి శాలువా తోను, పూలదండలతోను సత్కరించారు. ఈ సందర్భముగా రఘురామ్ మాట్లాడుతూ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం అని, నిబద్ధత గల కార్యకర్తలే మరల 2024లో పార్టీని మరొకసారి జగనన్న ను ముఖ్యమంత్రి ని చేసి పేదల ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వెళుతుంది అన్నారు. పాదయాత్ర చేస్తున్న గాలి గణేష్,బంగారు ప్రసాద్, యం. ధర్మేంద్ర, సత్తిబాబు, యస్. సత్తిబాబు తదితరులు ఏ విధమైన ఆటంకం లేకుండా సురక్షితంగా తిరుపతి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను,సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టు శివరామకృష్ణ, మండల వై యస్ ఆర్ సేవాదళ్ మండల కన్వీనర్ కీలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీను,కేతగిరి రఘు,పిల్లి రమణ తదితరులు పాల్గొన్నారు

## ఉల్లాసంగా.., ఉత్సాహంగా.. అత్యంత ఘనంగా రోటరీ జిల్లాస్థాయి సాగరతీర క్రీడామహోత్సవం

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### రోటరీ కుటుంబ సభ్యులతో కళకళలాడిన సాగరతీరం



చీరాల, డిసెంబర్ 03, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం, రామా పురం బీచ్‌లో, పెరల్ రిసార్ట్స్ నందు, రోటరీ జిల్లాస్థాయి సాగరతీర క్రీడామహోత్సవం, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ పర్యవేక్షణలో, రోటరీ సభ్యుల సమిష్టి సహకారంతో, ఉల్లాసంగా, ఉత్సాహంగా, అత్యంత ఘనంగా కనుల పండువగా జరిగింది. ముఖ్యఅతిథి గా హాజరైన డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర రెడ్డి, సాగర తీర క్రీడామహోత్సవాన్ని ప్రారంభించి, రోటరీ సభ్యులతో కలిసి,ఆయా కార్యక్రమా లను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. ఉదయం నుండి పూజా కార్యక్రమాలతో ప్రారంభమై, రాత్రి వరకు ఆట, పాటలతో, పలు సాంస్కృతిక కార్య క్రమాలతో, రోటరీ జిల్లా స్థాయి సాగరతీర క్రీడా మహోత్సవం ఉల్లాసంగా.., ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు,వివిధ రకాల పోటీలు ఎంతో అలరించాయి. రోటరీ కుటుంబసభ్యుల సందడితో, సాగరతీరం కళకళలాడింది. వివిధ రకాల పోటీలలో, లక్కీ డీప్ లలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, సెక్రటరీ చీరాల కృష్ణమూర్తి, కోశాధికారి పోలుదాసు రామకృష్ణ, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండా రుపల్లి హేమంత్ కుమార్, జి.వై.ప్రసాద్, డి.వి.సురేష్, ప్రముఖ వైద్యులు డా.బాబూరావు, గుర్రంరాఘవరావు, వలివేటి మురళీకృష్ణ, శ్రీమన్నా రాయణ, శరత్ చౌదరి, పీడీజీ లు, రోటరీ ప్రతినిధులు, రోటరీ సభ్యులు 800 మందికి పైగా పాల్గొన్నారు.

## దివ్యాంగులను కించపర్చితే, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్.నిషాద్ నాజ్




చీరాల, డిసెంబర్ 03, ప్రజాపాలన : దివ్యాంగులను కించ పర్చితే, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్. నిషాద్ నాజ్ హెచ్చరించారు. చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో,అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, చీరాల స్థానిక అంబేడ్కర్‌భవన్ నందు, న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్.నిషా ద్ నాజ్ హాజరై మాట్లాడుతూ, దివ్యాంగులను కించపర్చితే, చట్టపరమైన కఠిన చర్యలకు బాధ్యులౌతారని, దివ్యాంగులు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగపర్చుకొని,స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు సంబంధించిన వివిధ చట్టాలపై, దివ్యాం గులకు అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు, అల్పాహారం,మంచినీటి బాటిళ్లను అంద జేశారు. కార్య క్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.రమేష్ బాబు, సీనియర్ న్యాయవాది శ్రీకాంత్ ఠాకూర్, మహిళాన్యాయవాది యు. స్నేహ, పి.ఎల్.వి.ఎస్‌డి. మతీన్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్**




పర్చూరు, డిసెంబర్ 03, ప్రజాపాలన : రాజకీయాలకు అతీతంగా, ప్రజాసేవయే పరమావధిగా, ఎమ్మెల్యే ఏలూరి తన ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఎస్.ఎన్.పాడు మాజీ ఎమ్మెల్యే బి.ఎన్. వి జయ్ కుమార్ లు అన్నారు. పర్చూరు నియోజకవర్గ పరిధిలోని, ఒమ్మెవరంలో ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, వారు సందర్శించారు. కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహా నికి, ఏలూరినాగేశ్వరరావు చిత్రపటానికి, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్‌అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్, సంతనూతలపాడు మాజీ శాసన సభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ లు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. వైద్య శిబిరంలో సేవలు అందించుకునేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని, పేరుపేరునా ఎమ్మెల్యే ఏలూరి పలకరించి, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిర ఏర్పాట్లను వైద్యులను, వైద్య సేవలు ఎలా అందుతున్నాయో, రోగులను అడిగి తెలుసుకు న్నారు. వైద్యశిబిరానికి హాజరైన రోగులు, వారి సహాయకులకు, ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## టిడిపి మార్టూరు మండలం మైనారిటీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా కరీముల్లా, మస్తాన్ వలి



పర్చూరు, డిసెంబర్ 03, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ మార్టూరు మండల మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా, సయ్యద్ కరీముల్లా(వలపర్ల), ఎస్.కె.మస్తాన్‌వలీ(మార్టూరు)లు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఉపాధ్యక్షులుగా మార్టూరుకు చెందిన బాజీవలి, బొబ్బేపల్లి కి చెందిన నాగూర్‌భాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వలపర్లకు చెందిన షేక్ మీరావలి, మార్టూరుకు చెందిన మహమ్మద్ ఇషాక్, పఠాన్ జాకీర్, కార్యదర్శులుగా చిమ్మిరిబండ కు చెందిన ఎస్కే మస్తాన్‌వలి, దర్శికి చెందిన షేక్ ఖాసీంవలి, మార్టూరుకు చెందిన ఎస్కే రహిమ, నాగరాజుపల్లి కి చెందిన అల్లావుద్దీన్, మార్టూరుకు చెందిన ఘర్నపూడి పెద్ద ఖరీముల్లా, వలపర్ల కు చెందిన షేక్ మీరా హుస్సేన్, కోనంకి కి చెందిన షేక్ చాంద్, మార్టూరుకు చెందిన మౌలాల్, వలపర్లకు చెందిన ఎస్కేవలి, మార్టూరు కు చెందిన పొన్నూరు సుభానిలు నియమితులయ్యారు. నూత న కమిటీ సభ్యులకు, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రె టరీ షేక్ రజాక్ శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



## రోడ్డు భద్రత అందరి బాధ్యత - డియస్‌పి శ్రీకాంత్



గుడివాడ : రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆటో డ్రైవర్లు ఓవర్‌లోడ్‌ను విడనాడి ప్రమాదాలను అరికట్టాలని గుడివాడ డివిజనల్ పోలీసు అధికారి పి.శ్రీకాంత్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్.జి.వో కళ్యాణ మండపంలో ట్రాఫిక్ ఎస్.ఐ ప్రసాద్ అధ్వర్యంలో అటో డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహణ సదసును నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్‌పి శ్రీకాంత్ మాట్లాడుతూ డ్రైవర్లకు డ్రెస్ కోడ్‌ను తప్పనిసరి అని, ఆటో డ్రైవర్లు టర్నింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా సిగ్నల్ సూచికను తప్పనిసరిగా చూపాలన్నారు. మానవతప్పిదాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. వాహనచోదకులు వాహనాలు నడుపు సమయంలో నిర్లక్ష్యధోరణి విడనాడాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మితిమీరిన వేగం, సిగ్నల్స్ క్రాస్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం నేరమన్నారు. ప్రతి ఒక్కరూ వాహన చట్టంపై అవగాహన కల్పించుకోవాలన్నారు. అనతరం ఆట్ డైవర్లుకు చెందిన వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యిషిస్తున్న పిల్లలకు రూ.5వేలు చొప్పన ప్రోతహాలను డియస్‌పి శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమములో ఒన్‌టౌన్, టూటౌన్ ఇంద్ర శ్రీనివాసు, తులసిధర్, ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు అంగడాల సతీష్, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల దినోత్సవము




బద్వేల్ ప్రజాపాలన ప్రతినిది : ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరం రామాంజనేయ పురం లో ఉన్న హెలెన్ కెల్లర్స్ బదురుల ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల నందు ఏర్పాటుచేసిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై అవగాహన పెంపొందించడం మరియు విభిన్న ప్రతిభావంతుల గౌరవం, హక్కులు మరియు వారికి సహాయ సహకారాలు అందించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం. భారతదేశంలోని జనాభాలో నాలుగు నుండి 8 శాతం మంది విభిన్న ప్రతిభావంతులు ఉ న్నారు. విభిన్న ప్రతిభావంతుల విద్య కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగాలలో విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ రిజర్వేషన్ కల్పించబడినది, వికలాంగుల హక్కుల చట్టం 2016 గురించి వివరించారు, మానసిక హెల్త్ కేర్ ఆక్ట్ 2017 గురించి వివరించారు, వైకల్యం ఉన్న పిల్లలకు కళా సాంస్కృతిక మరియు వినోద మార్గాలను ప్రోత్సహించడం మరియు వ్యాప్తి చేయడం, విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. “విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం 2023 థీమ్:వైకల్యాలున్న వ్యక్తుల కోసం మరియు వారి ద్వారా %ాణ+%లను రక్షించడానికి మరియు సాధించడానికి చర్యలో ఐక్యంగా ఉన్నారు”. విభిన్న ప్రతిభావంతులకు వివిధ రకాలైనటువంటి పోటీలు నిర్వహించడం జరిగినది, పోటీలలో గెలుపొందిన విభిన్న ప్రతిభావంతులకు మెమెంటోలు మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాలా ప్రభాకర్, సీనియర్ న్యాయవాది మరియు ఎక్స్ నామినేటెడ్ మెంబెర్స్ లోక్ అదాలత్, హెలెన్ కెల్లర్స్ బదురుల ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ దౌలాట్ ఖాన్, ప్రిన్సిపల్ శ్రీమతి మసుతా బేగం, ఉపాధ్యాయులు మరియు విభిన్న ప్రతిభావంతులు అయిన పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తీర ప్రాంత గ్రామాలలో పర్యటించిన ఆర్డీవో



నరసాపురం, డిసెంబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : తుఫాను హెచ్చరికల నేపథ్యంలో సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న గ్రామాలు పెదమైనవానిలంక, చిన్న లంక, వేములదీవి తదితర గ్రామాలలో ఆదివారం నరసాపురం ఆర్డీవో ఎం అచ్యుత అంబరీష్ పర్యటించారు. గ్రామాల్లోని ప్రజలతో ఆయన మాట్లాడారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్నందున భారీవర్షంతో పాటు బలమైన గాలులు వీచి చెట్లు కూలే ప్రమాదం ఉన్నందున ప్రజలు బయట తిరగవద్దని పూరిపాకలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉండవద్దని ఆయన సూచించారు. గర్భిణీలు, బాలింతలు, వికలాంగులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు అధికారుల సూచనలు పాటించి ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలని ఆర్డీవో కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తాసిల్దార్ ఎస్ ఎం ఫాజిల్ తదితరులు ఉ న్నారు.

## జిమ్‌కు వెళ్లనక్కర్లేదు.. భోజనం మానక్కర్లేదు..

# ఈజీగా ఎలా బరువు తగ్గొచ్చంటే..!




చాలా కాలంగా బరువు తగ్గలేక దానికోసం చాలా ప్రయత్నాలు చేసి అలసిపోయుంటారు. కానీ వ్యాయామానికి సమయం దొరకడం లేదని, తిండి తగ్గించేందుకు మనసు రావడం లేదని తెగ ఫీల్ అయ్యేవారంతా ఈ బరువును వదిలించుకోవడానికి మరో కొత్త దారిని పట్టుకుంటే ఫలితం ఉంటుంది అంటున్నారు వైద్యులు. అదే వాల్యూమెట్రిక్ డైట్.. దీని గురించి డైటింగ్ లేకుండగానే బరువు తగ్గే విధానం గురించి తెలుసుకుందాం.డైటింగ్ లేకుండా బరువు తగ్గాలనుకునే వారికి వాల్యూమెట్రిక్ డైట్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఆకలిని చంపుకోవలసిన అవసరం అయితే ఈ పద్ధతిలో ఉండదు. శుభ్రంగా తినేస్తూనే కడుపు మార్చుకోవాల్సిన పని లేకుండానే బరువు తగ్గిపోవచ్చు. అయితే ఇందులో పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, ప్రోటీన్లు ఉంటాయి కాబట్టి ఈ పద్ధతికి అందరూ మొగ్గు చూపుతున్నారు. ఈ డైట్‌లో, తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఫుడ్‌తో బరువు తగ్గడం జరుగుతుంది. ఈ డైట్ లో తీసుకునే పదార్థాలతో కడుపు నిండిపోయిన ఫీలింగ్ అనిపిస్తుంది. తక్కువ కేలరీల కారణంగా బరువు కూడా తేలిగ్గా తగ్గగలరు.వాల్యూమెట్రిక్ డైట్‌లో పోషకాహారం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువును తగ్గించేందుకు సహకరిస్తుంది. అలాగే శరీరంలో ఏర్పడిన నీటి కొరతను కూడా తొలగిస్తుంది. ఈ డైట్‌లో కడుపు నిండిన అనుభూతితో పాటు ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయలేకపోయినా కూడా ఇలాంటి పరిస్థితుల్లో కూడా బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. తక్కువ కేలరీల ఆహారాలను మాత్రమే ఎంచుకోవాలి. ఈ డైట్ తీసుకోవడం వల్ల ఎక్కువ సేపు ఆకలి అనిపించదు. దీని వల్ల అదనపు కేలరీలు వినియోగించబడవు. ఈ డైట్‌ని ఎక్కువ కాలం పాటిస్తే బరువు అనేది తగ్గి పెద్ద సమస్యను సులువుగా దాటేసిన ఫీలింగ్ కలుగుతుంది. ఫలితం కూడా అంతే ఫాస్ట్‌గా ఉంటుంది.

వాల్యూమెట్రిక్ ఎలా పని చేస్తుంది.
ఈ డైట్ కూడా దాని స్వంత కొన్ని నియమాలతో పనిచేస్తుంది. వాల్యూమెట్రిక్ డైట్ నాలుగు భాగాలుగా విభజించవచ్చు. మొదటి దశలో పిండి లేని పండ్లు, కూరగాయలను తీసుకోవాలి. రెండో దశలో ఎక్కువ తృణధాన్యాలను తీసుకోవాలి. ఇక మూడవ దశలో కొన్ని స్నాక్స్‌ను తక్కువ పరిమాణంలో తినచ్చు. నాల్గవ దశలో కొన్ని కొవ్వు పదార్థలను కూడా తీసుకోవాలి.

వాల్యూమెట్రిక్ డైట్‌లో ఏమి తినాలి.
వాల్యూమెట్రిక్ డైట్ ప్రకారం కేలరీలు తక్కువగా ఉన్న ఫైబర్, నీరు, పోషకాహారం సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి.
తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఫైబర్ అధికంగా ఉండే తృణధాన్యాలు, బీన్స్, లీన్ మాంసం, తక్కువ కొవ్వు చేప.

వాల్యూమెట్రిక్ డైట్ ప్రయోజనాలు.. ఏంటి?
వాల్యూమెట్రిక్ అనేది ఆహారంతో పాటు అరగంట వ్యాయామం కూడా చేరితే మంచి ఫలితం ఉంటుంది.
1. ఈ ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.
2. కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. బరువు తగ్గడానికి కూడా సహకరిస్తుంది.
3. ఈ డైట్ ప్లాన్‌లో ఆకలితో ఉండవలసిన అవసరం లేదు. నచ్చిన ఆహారాన్ని తీసుకోవచ్చు.
4. ఈమఆహారం అనువైనది, సులభంగా ఆచరించవచ్చు.
5. ఈ డైట్‌లో ఐస్ క్రీమ్, చాక్లెట్, స్నాక్స్ కూడా తినేయచ్చు.

## జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి!



జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే.. చుండ్రు సమస్యలు పోయి జుట్టు ఊడిపోకుండా గట్టిగా ఉండాలంటే.. జుట్టులో అనలైన మెరుపు రావాలంటే ఈ చిట్కాలు పాటించాలి... బౌల్‌లో టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె, ఒక టేబుల్ స్పూన్ తేనెను కలపాలి. బాగా మిక్స్ చేసి జుట్టుకు పట్టించాలి. జుట్టు ఎక్కువగా ఉంటే తగిన పరిమాణంలో మిక్స్ చేసుకోవాలి. జుట్టుమీద మసాజ్ చేసినట్లు పట్టించి ఇరవై నిముషాల తర్వాత గోరు వెచ్చని నీటితో కడిగేస్తే జుట్టులో కాంతి వస్తుంది.సగం అరటిపండును గుజ్జుగా చేసి బౌల్‌లో తీసుకోవాలి. అందులో టేబుల్ స్పూన్ కొబ్బరినూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి ఆరిన తర్వాత కడిగేయాలి. ఇలా చేస్తే జుట్టు తెగిపోవటం తగ్గుతుంది.బౌల్‌లో టేబుల్ స్పూన్ కొబ్బరినూనె, మరో టేబుల్ స్పూన్ అలొవెరా జెల్‌ను బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టిస్తే జుట్టు కుదుళ్లలో ఉండే మృతకణాలు తొలగిపోతాయి. ఇదో చక్కని కండీషనర్‌లా పని చేస్తుంది. చుండ్రు సమస్యలు ఇట్టే మాయమవుతాయి.కోడిగుడ్డులోని తెల్లసొన, టేబుల్ స్పూన్ కొబ్బరినూనె, టేబుల్ స్పూన్ అలొవెరాజెల్ కలపాలి. ఈ మిశ్రమంతో హెయిర్ మాస్క్ వేస్తే.. జుట్టు గట్టిగా తయారవుతుంది. బౌల్‌లో టేబుల్ స్పూన్ తేనె, టేబుల్ స్పూన్ పెరుగు, టేబుల్ స్పూన్ కొబ్బరినూనె వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని పట్టిస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

## ఇవి తినండి...
# దగ్గు, జలుబు పారిపోతాయ్




శీతాకాలంలో సీజనల్ వ్యాధులు రావడం చాలా కామన్. అయితే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడంద్వారా వాటి నుంచి బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. డ్రైఫ్రూట్స్ తినడం చాలా మంచిది. వీటిని తినడంవల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అలాగే శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో ఖర్జూరం సహాయపడుతుంది. శీతాకాలంలో వీటివల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. కాల్షియం, మినరల్స్, ఐరన్, ఫాస్పరస్, అమినో యాసిడ్స్ వంటివి అధికంగా ఉంటాయి. ఇంకా ఎన్ని ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం. ఖర్జూరం తింటే జలుబు, దగ్గు రావు. శీతాకాలంలో జలుబు, దగ్గు చేయడం సహజం. అయితే రోజుకు రెండుకానీ మూడుకానీ ఖర్జూరాలను పాలల్లో కలిపి తీసుకుంటే వీటినుంచి ఉపశమనం పొందొచ్చు. జీర్ణక్రియ కూడా ఆరోగ్యవంతంగా పనిచేస్తుంది. తరుచుగా మలబద్దకంతో బాధపడేవారు వీటిని తీసుకోవాలి. వీటిల్లో అధిక మొత్తంలో పీచు లభిస్తుంది. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతుంది. ఈ కాలంలో మోకాళ్ల నొప్పులు సర్వసాధారణమయ్యాయి. ఖర్జూరాన్ని ప్రతిరోజూ తీసుకోవడంద్వారా కొంత ప్రయోజనం పొందొచ్చు. ఖర్జూరంలో కాల్షియం, సెలీనియం, మాంగనీస్ మొదలైన పోషకాలుంటాయి. అంతేకాదు ఎముకలను దృఢంగా ఉంచేందుకు తోడ్పడుతుంది. బరువు పెరగకపోతుంటే ప్రతిరోజు శీతాకాలంలోప్రతిరోజు ఖర్జూరం తినాలి. దీనివల్ల బరువు వేగంగా పెరుగుతారు. అలాగే చర్మ సమస్యలు కూడా తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు. ఖర్జూరం వల్ల ఇంకా ఎన్నో అనారోగ్యాలు నయమవుతాయి.

## విపరీతమైన వెన్ను నొప్పి.. తగ్గాలంటే నివారణలివే!!



చాలామంది విపరీతమైన వెన్ను నొప్పితో బాధపడుతూ ఉంటారు. ఉద్యోగం చేసే వారే, కాకుండా ఎక్కువ సేపు కూర్చునేవారు వెన్నునొప్పి సమస్యకు గురవుతూ ఉంటారు. ముఖ్యంగా సాఫ్ట్వేర్ ఇంజనీర్లలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. గంటల తరబడి ఎక్కువసేపు కూర్చోవడం వల్ల, కూర్చునే భంగిమ సరిగ్గా లేకపోవడం వల్ల వెన్నునొప్పి వస్తుంది. అయితే ఈ సమస్యను మందులతో కాకుండా చిట్కాలతో తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఆ చిట్కాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఒకప్పుడు వయస్సు పైబడిన వారికే ఈ సమస్య ఎక్కువగా ఉండేది. కానీ ప్రస్తుతం ఈ సమస్య చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని బాధిస్తుంది. సరైన ఆహారం తీసుకోకపోవడంతో పాటు, శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. కూర్చునే భంగిమ సరిగ్గా లేకపోయినా వెన్నుముక అదుపుతప్పి తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుంది. దాన్ని సరి చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తే నొప్పి తీవ్రస్థాయికి చేరుతుంది. వెన్నెముక నొప్పికి సరిగ్గా నిద్రపోయే భంగిమ లేకపోవడం కూడా ఒక కారణమని తెలుస్తుంది. గాఢ నిద్ర పట్టని వారికి కూడా నడుం పట్టేస్తుంది. ఇక ఈ సమస్య ఎక్కువగా ఉన్నవారు కాళ్ళ కింద దిండు పెట్టుకొని పడుకోవడం మంచిది. అయితే వెన్నెముక నొప్పితో బాధపడే వారు కేవలం మందులను మాత్రమే కాకుండా కొన్ని శారీరక వ్యాయామాలు చేస్తే మంచిది. వెన్నెముకను బలోపేతం చేసే యోగాసనాలు చిన్న చిన్న వ్యాయామాలు చేస్తే నొప్పి తగ్గిపోతుంది. నడుము బలంగా తయారయ్యేందుకు స్ట్రెచ్ ఎక్సర్సైజులు కూడా చేస్తే మంచిది. కనీసం వారానికి రెండు సార్లు చేసినా కండరాలు బలంగా మారుతాయి. నొప్పి తగ్గుముఖం పడుతుంది. 40 ఏళ్లు దాటిన తర్వాత క్యాల్షియం, విటమిన్ డి సప్లిమెంట్స్ వీటితో కూడా వెన్నెముకకు బలం చేకూరుతుంది. ఆకుకూరలు, పాలు, పెరుగు, నిమ్మ జాతి పండ్లను తరచుగా తీసుకోవాలి. వీటితో సహజంగా విటమిన్లు శరీరానికి అందుతాయి. వెన్నెముక నొప్పి మొదలైన తర్వాత జీవనశైలిని మార్చుకోవాలి. ఎత్తు మడమ చెప్పులు వేసుకోకూడదు. దీంతో నడుముపై కొంత మేర భారం తగ్గుతుంది. ఇక ముఖ్యంగా కంప్యూటర్ మీద పని చేసే వాళ్ళు నిటారుగా ఉండాలి. అప్పుడప్పుడు లేచి కూర్చోవాలి. అలాకాకుండా నిర్లక్ష్యం చేస్తే వెన్నెముక సమస్య మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంది. ఇక లావుగా ఉన్నవారికి ఈ ఇబ్బందులు చాలా ఎక్కువగా ఉంటాయి కాబట్టి మీరు ఖచ్చితంగా బరువు తగ్గాలి. ఇలా వెన్నెముక నొప్పికి చిట్కాలు పాటిస్తే తగిన ఫలితం తప్పకుండా ఉంటుంది.

## చిలకడదుంపను
# తక్కువ చేసి చూడొద్దు మిత్రమా!




ఎరుపు, గులాబీ రంగులో ఉండే చిలకడదుంపలకు మట్టి అంటుకొని ఉందికదా అని కొనడం మానేయవద్దు. తప్పనిసరిగా కొనాలి. ఎందుకంటే వాటితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు మానరు. తియ్యగా ఉండే వీటిని కొందరు పచ్చివిగానే తినేస్తుంటారు. కొంతమంది ఉడకబెట్టి తింటారు. ఎక్కువ మంది సాయంత్రం వేళ స్నాక్ లా తీసుకుంటారు. వీటి గొప్పతనం గురించి తెలుసుకుందాం. వీటిని తింటే బరువు పెరిగిపోతామనే ఆలోచనతో చాలా మంది కొనరు. ఈ దుంపలను మనం రోజూ ఆహారంలో చేర్చుకోవచ్చు.
గుండె ఆరోగ్యం మెరుగు: గుండె ఆరోగ్యంగా ఉండాలంటే వీటిని తినాలి. తొక్క తీసేసి, కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలిపి తింటే ఆ రుచే వేరు. ఇలా తినడంవల్ల ఎక్కువ సమయం ఆకలి వేయదు. వీటిలోని పండి పదార్థంవల్ల కడుపు నిండిపోయిన భావన కలుగుతుంది. వీటిల్లో కరిగేవి, కరగనివి రెండు రకాల ఫైబర్ ఉంటుంది. కొలెస్ట్రాల్ ను నియంత్రించడంతోపాటు దాన్ని బయటకు పంపించడంలో కూడా సాయపడుతుంది. కొలెస్ట్రాల్ వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ దుంపలు తీసుకోవడంవల్ల కొలెస్ట్రాల్ కరిగి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చిలకడదుంపలను తీసుకుంటే వాటిలో పొటాషియం ఉంటుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. హైబీపీకి కారణమయ్యే సోడియం చర్యను పొటాషియం నియంత్రిస్తుంది. ఈ దుంపలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. గుండె జబ్బులతో బాధపడేవారు వారానికి ఒకసారైనా వీటిని తినాలి. రక్తనాళాలు దెబ్బతినకుండా నిరోధించే యాంటీ ఆక్సిడెంట్ పోషకాలున్నాయి. బీటా కెరోటిన్ : ఆరెంజ్ కలర్ చిలకడ దుంపల్లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. శరీరంలో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది క్యారెట్‌లో కూడా ఉంటుంది. చిలకడ దుంపలు తినడం ఎంతో మంచిది. దీర్ఘకాలిక మంట వల్ల గుండె జబ్బులు వస్తాయి. చిలకడ దుంపల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. శరీరంలో మంట తగ్గడంతోపాటు ఛాతి దగ్గర వచ్చే మంట లాంటిది తగ్గుతుంది.

## సీతాఫలంతో ఎన్ని లాభాలో..!



కొండ ప్రాంతాల్లో పెరిగే ఈ సీతాఫలం పండును ఇష్టపడని వారుండరు. మాగిన సీతాఫలం తింటే ఇట్టే కడుపు నిండుతుంది. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సీతాఫలం సంగతులివే...
సీతాఫలం పండులో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల సులువుగా తిన్న ఆహారం జీర్ణం అవుతుంది. అందుకే చిన్న పిల్లలనుంచి పెద్దవాళ్ల వరకు ఈ పండును తినటానికి ఇష్టపడతారు.
ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలం. ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ముఖ్యంగా ఈ పండు తినటం వల్ల ఇందులోని విటమిన్-ఎ దక్కుతుంది. దీనివల్ల కంటి ఆరోగ్యం కలుగుతుంది.
మెదడు ఆరోగ్యానికి మంచిది.
ఇందులోని బి6 విటమిన్ వల్ల మూడ్ స్వింగ్స్ తగ్గుతాయి. డిప్రషన్, ఒత్తిడి దరిచేరే అవకాశాలు తక్కువ.పొటాషియం, మెగ్నీషియం ఉండటం వల్ల రక్తపోటు సమస్య ఉండదు. దీనివల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.చర్మ ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జుట్టు పెరుగుదలకు కూడా ఉపయోగడే లక్షణాలు ఈ పండులో ఉన్నాయి.ఇందులో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గిస్తుంది. హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది.వందగ్రాముల సీతాఫలంలో 94 కేలరీలుంటాయి. అందుకే ఈ పవర్ ఫుడ్ తింటే బరువు పెరిగే అవకాశాలెక్కువ.నీరసంగా ఉన్నప్పుడు.. ఈ పండు తినటం వల్ల తక్షణమే శక్తి వస్తుంది.కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకల ఆరోగ్యానికి మేలు. కీళ్లనొప్పులు దరిచేరవు.రుచితో పాటు పోషకాల్లోనూ మేటి అయిన ఈ పండును తింటే డయాబెటిస్ లాంటి వ్యాధులు అదుపులో ఉంటాయి. క్యాన్సర్ లక్షణాలు వచ్చే అవకాశం ఉండదు.కడుపులోని అసిడిటీ తగ్గిపోతుంది. సీతాఫండ్లే కాదు ఆకుల పసరును తాగితే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.సీతాఫలం ఆకుల గుజ్జును గాయాలకు పట్టిస్తే త్వరగా మానిపోతాయి.వ్యాధినిరోధక శక్తిని పెంచే అద్భుతమైన పండు సీతాఫలం.

## శీతాకాలం 'సూపర్ ఫుడ్' ఇదే!



ప్రకృతి సహజంగా కాలచక్రం తిరిగే సమయంలో వరుసగా కాలాలు వచ్చిపోతుంటాయి. అయితే వీటిల్లో శీతాకాలం వచ్చిందంటే మాత్రం ప్రజలు బెంబేలెత్తుతారు. మనది సహజంగా వేడిగా ఉండే వాతావరణం కావడంతో చలికాలాన్ని చాలావరకు భరించలేరు. జలుబు, దగ్గు లాంటివి తరుచుగా వస్తూ చికాకు పెడుతుంటాయి. వీటి నుంచి బయటపడాలంటే మంచి పోషకాలున్న ఆహారాలను తీసుకోవాలి. చలికాలంలో జలుబు, దగ్గు వచ్చాయంటే రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని అర్థం. దీనివల్ల తరుచుగా అనేక వ్యాధుల బారిన పడుతుంటారు. ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. శరీరాన్ని లోపలి నుంచి వెచ్చగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని సూచిస్తున్నారు. చలికాలంలో తీసుకునే ఆహారాల్లో క్యారెట్ కచ్చితంగా ఉండాలి. ఇవి ఏడాది పొడవునా లభిస్తుంటాయి. వీటిల్లో బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మెంతికూరలో యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వివిధ రకాల వంటల్లో మెంతిపొడిని ఉపయోగిస్తుంటారు. ఆవాలులో ఫోలేట్, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కూరగాయలను తినడంవల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కచ్చితంగా తీసుకోవాల్సినవి నువ్వులు. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఖనిజాలు ఉంటాయి. నువ్వుల లడ్డూ తినొచ్చు. పాలకూరను శీతాకాలపు సూపర్ ఫుడ్ అంటారు. ఇందులో ఐరన్, విటమిన్ ఏ, విటమిన్ సి అధికంగా ఉంటాయి. శరీరాన్ని వెచ్చగా ఉంచడంతోపాటు శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ గా వచ్చే వ్యాధులను తగ్గించొచ్చు. ఇవే కాకుండా అనేకరకాల కూరగాయలను ఉడికించే అవసరం లేకుండా దొండ, దోసకాయ, టమాట, బీట్ రూట్ లాంటివాటిని నేరుగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# హీరో నిఖిల్, ఆర్జీవీ ట్వీట్స్ వైరల్



తెలంగాణలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా కాంగ్రెస్ నిలిచింది. దీంతో, సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి ఆ పార్టీకి ముఖ్యంగా రేవంత్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా, హీరో నిఖిల్, రేవంత్ రెడ్డి, బీజేపీకి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. 'తెలంగాణలో అఖండ విజయం సాధించిన రేవంత్ అన్నకు కంగ్రాట్స్. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో గెలుపొందిన బీజేపీకి అభినందనలు. ప్రజాస్వామ్యం బతికే ఉంది. జై హింద్' అంటూ హీరో నిఖిల్ తన ట్వీట్ లో పేర్కొన్నాడు. ఇక వివాదాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా తెలంగాణ ఎన్నికల ఫలితాలపై వరుస ట్వీట్లు చేశాడు. కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియజేస్తూ.. 'మిగతా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. కానీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ మెజారిటీ సీట్లలో గెలుపొందింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నారు' అని రామ్ గోపాల్ వర్మ తన ట్వీట్ లో పేర్కొన్నాడు. 'ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌తో నేను' అని ఓ ఫొటోను కూడా వర్మ షేర్ చేయడం విశేషం.

# హృతిక్ రోషన్ "ఫైటర్" టీజర్ కి డేట్ ఫిక్స్!

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ ఫైటర్. బ్యాంగ్ బ్యాంగ్ మరియు వార్ తర్వాత, దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి హృతిక్‌తో కలిసి వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రంలో దీపికా పదుకునే కథానాయికగా నటిస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు సమాచారం. డిసెంబర్ 7న టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హృతిక్ రోషన్ చివరి చిత్రం విక్రమ్ వేద, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టడం లో విఫలం అయ్యింది. అందరి దృష్టి ఇప్పుడు ఫైటర్ పై ఉంది. అనిల్ కపూర్, కరణ్ సింగ్ గ్రోవర్, అక్షయ్ ఒబెరాయ్ ఇందులో కీలక పాత్రలు పోషించారు. ఫైటర్ మూవీ జనవరి 25, 2024న థియేటర్లలో రిలీజ్ కానుంది. వయాకామ్ 18 స్టూడియోస్, మమతా ఆనంద్, రామన్ చిబ్ మరియు అంకు పాండే నిర్మించిన ఈ చిత్రానికి విశాల్ – శేఖర్ సంగీతం అందించారు.




# ప్రభాస్ ఫ్యాన్స్ కోరిక.. మారుతి తీరుస్తాడా



యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ కి గత కొంతకాలంగా ఓ కోరిక బ్యాలెన్స్ ఉండిపోయింది. అదేంటంటే.. తమ అభిమాన హీరోని వింటేజ్ లుక్ లో చూడడమే. ఈ మధ్యకాలంలో ప్రభాస్ లుక్స్ పరంగా ఎన్ని విమర్శలు ఎదుర్కొన్నాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో అయితే ప్రభాస్ లుక్స్ పై ఓ రేంజ్ లో ట్రోలింగ్ జరిగింది. ముఖ్యంగా ఆదిపురుష్ మూవీ టైంలో అయితే ఇది కాస్త ఎక్కువే కనిపించింది. ఒకానొక దశలో ప్రభాస్ సీజీ లుక్ అంటూ ఎంత రచ్చ చేసుజారో చెప్పనక్కర్లేదు. ఇదే విషయంలో చాలాకాలంగా ఫ్యాన్స్ రిగ్రేట్ ఫీలవుతున్నారు. మళ్లీ ప్రభాస్ ని వింటేజ్ లుక్ లో చూడాలని కోరుకుంటున్నారు. సందర్భం వచ్చిన ప్రతిసారి ప్రభాస్ ని మళ్ళీ డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్ టైప్ లుక్ లో చూడాలని ఉందంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో చెబుతూ వస్తున్నారు. కానీ ప్రభాస్ మాత్రం అది తప్పించి సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాడు. బాహుబలి తర్వాత ప్రభాస్ నటించిన సినిమాల్లో అతని లుక్ ఫ్యాన్స్ ని తీవ్ర నిరాశ పరుస్తూ వచ్చింది. ఇక ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో సలార్ రిలీజ్ కి రెడీ అవుతుండగా.. కల్కి, మారుతి సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. రీసెంట్ గా 'కల్కి' నుంచి గ్లిమ్ప్స్ వీడియో బయటికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ మూవీలోనూ ప్రభాస్ లుక్స్ పరంగా ఆకట్టుకోలేకపోయాడని టాక్ వచ్చింది. అయితే ప్రభాస్ లుక్ పై ట్రోలింగ్ కి పులిస్టాప్ పడాలన్నా, ఫ్యాన్స్ కోరిక తీరాలన్న అది మారుతి సినిమా తోనే సాధ్యమవుతుంది. ఇప్పటివరకు మారుతి – ప్రభాస్ సినిమా నుంచి బయటికి వచ్చిన కొన్ని అన్ అఫీషియల్ పిక్స్ ఫ్యాన్స్ ని ఆకట్టుకున్నాయి. ఈ పిక్స్ లో ప్రభాస్ వింటేజ్ లుక్ తో కనిపించాడు. ప్రభాస్ తో మారుతి తీసేది ఓ హారర్ కామెడీ డ్రామా. కాబట్టి కచ్చితంగా ఈ సినిమాలో మారుతి ప్రభాస్ ని మాక్సిమం బెస్ట్ లుక్స్ తోనే స్క్రీన్ పై ప్రజెంట్ చేసే అవకాశాలు ఉన్నాయి. దానికి తోడు సినిమాలో ఏకంగా ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. అంటే ఇందులో రొమాన్స్ కూడా ఓ రేంజ్ లో ఉండబోతోంది. మరి మారుతి డార్లింగ్ ఫ్యాన్స్ కోరికను తీరుస్తూ వింటేజ్ ప్రభాస్ ని తన సినిమాతో అయినా చూపిస్తాడేమో చూడాలి. కాగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నట్లు తెలుస్తోంది.

# గేమ్ చేంజర్.. ఓ కన్ఫ్యూజన్ తీరినట్లే




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా గేమ్ చేంజర్. భారీ బడ్జెట్ తో దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో గేమ్ చేంజర్ మూవీ సిద్ధం అవుతోంది. రామ్ చరణ్ ఇమేజ్ ఈ సినిమా రెట్టింపు అవుతుందని మెగా ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. శంకర్ కెరియర్ లో మొదటి సారిగా ఒక తెలుగు హీరోగా స్ట్రెట్ తెలుగు సినిమా చేస్తూ ఉండటం ఇదే మొదటిసారి. మెగాస్టార్ శంకర్ తో సినిమా చేయాలని ప్రయత్నం చేసిన సాధ్యం కాలేదు. కాని రామ్ చరణ్ కి శంకర్ తో చేసే ఛాన్స్ లభించింది. ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ లో కనిపిస్తాడని తెలుస్తోంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా కథ ఉండబోతోందని రైటర్ కార్తీక్ సుబ్బరాజు గతంలో క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందనేది ఇన్ని రోజులు క్లారిటీ లేకుండా ఉంది. తాజాగా యానిమల్ మూవీ సక్సెస్ మీట్ లో దిల్ రాజు గేమ్ చేంజర్ సినిమాపై క్లారిటీ ఇచ్చారు. గత 15 రోజుల నుంచి ఈ మూవీ షూటింగ్ మైసూర్ లో జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే 80 షూటింగ్ పూర్తయ్యిందని అన్నారు. రాజమౌళి, సుకుమార్, సందీప్ వంగా, శంకర్ లాంటి దర్శకులు అవుట్ పుట్ విషయంలో ఎక్కడా రాజీపడరు. మేకింగ్ కోసం, పెర్ఫెక్షన్ కోసం వారు ఎక్కువ టైం తీసుకుంటారని అన్నారు. వారిని మనం కంగారు పెట్టకూడదని అన్నారు. సినిమా షూటింగ్ తర్వాత మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అవుతుందని, అది ఎన్ని రోజులు తీసుకుంటుంది అనేదాన్ని చూసుకొని రిలీజ్ డేట్ డిసైడ్ చేస్తామని అన్నారు. ఇప్పటికే ఈ సినిమా కోసం శంకర్ ఉదయం ఎనిమిది నుంచి రాత్రి 10 గంటల వరకు రెస్ట్ లేకుండా కష్టపడుతున్నారు అని తెలిపారు. కచ్చితంగా మూవీ అంచనాలకి మించి వస్తుందని, ఫ్యాన్స్ అందరూ వెయిట్ చేయాలని దిల్ రాజు కోరారు. సినిమా ప్రొడక్ట్ విషయంలో అస్సలు రాజీపడేది లేదని, బెస్ట్ అవుట్ పుట్ ని అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు.

# 'యానిమల్'.. కన్నీళ్లు పెట్టుకున్న బాబీ డియోల్



బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్ లో ఒకటైన 'యానిమల్' మూవీ డిసెంబర్ 1న వరల్డ్ వైడ్ థియేటర్స్ లో రిలీజ్ అయి పాజిటివ్ టాక్ తో దూసుకుపోతోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా నటించిన ఈ చిత్రం నార్త్ లో దుమ్ము లేపుతోంది. బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రణబీర్ ఈ సినిమాతో తన కెరీర్ లోనే హైయెస్ట్ ఓపెనింగ్స్ ని అందుకున్నాడు. అంతేకాదు రెండు రోజుల్లోనే ఈ మూవీ వరల్డ్ వైడ్ బాక్స్ ఆఫీస్ వద్ద రూ.236 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఇదిలా ఉంటే శనివారం మూవీ టీం ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ ని నిర్వహించగా ఈ సక్సెస్ సెలబ్రేషన్స్ లో బాలీవుడ్ యాక్టర్ బాబి డియోల్ భావోద్వేగానికి లోనవుతూ తీవ్ర కన్నీటి పర్యంతమయ్యారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. యానిమల్ మూవీలో మోస్ట్ వైలెంట్ విలన్ గా కనిపించాడు బాబీ డియోల్. ఎలాంటి డైలాగ్స్ చెప్పకుండా తన ఎక్స్ప్రెషన్స్ తోనే భయపెట్టాడు. చాలాకాలం తర్వాత బాలీవుడ్ ఆడియన్స్ ఇతని పర్ఫామెన్స్ గురించి మెచ్చుకుంటున్నారు. ఒకవిధంగా యానిమల్ బాబి డియోల్ కి బాలీవుడ్ కం బ్యాక్ మూవీ అనే చెప్పొచ్చు. కాగా శనివారం మూవీ టీం సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. ఈ సక్సెస్ పార్టీలో బాబి డియోల్ మాట్లాడుతూ.. 'యానిమల్ తో నా కల నిజమైనట్లు అనిపిస్తోంది' అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ వీడియోని చూసిన ఆయన ఫ్యాన్స్ సైతం ఎమోషనల్ అవుతున్నారు. కాగా యానిమల్ సినిమాలో బాబీ డియోల్ విలన్ గా తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ మూవీతో బాబీ డియోల్ కి అన్ని ఇండస్ట్రీ నుంచి భారీ ఆఫర్స్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే తెలుగులో హరిహర వీరమల్లు సినిమాలో నటించిన ఈ బాలీవుడ్ యాక్టర్.. ఇప్పుడు బాబి – బాలయ్య కాంబినేషన్లో తెరకెక్కుతున్న సినిమాలో విలన్ రోల్ చేస్తున్నాడు. ఇక రానున్న రోజుల్లో ఈ బాలీవుడ్ యాక్టర్ బిజీ యాక్టర్ గా మారతాడని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాలో రష్మిక మందన హీరోయిన్ గా నటించగా, బాలీవుడ్ సీనియర్ యాక్టర్ అనిల్ కపూర్ తండ్రి పాత్ర పోషించారు.



# త్వరలో టీవీ ప్రీమియర్ గా "అహింస"




టాలెంటెడ్ డైరెక్టర్ తేజ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం అహింస థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను అలరించడం లో విఫలం అయ్యింది. ఈ చిత్రం యొక్క శాటిలైట్ హక్కులను ప్రముఖ టీవీ ఛానల్ అయిన జెమిని టీవీ సొంతం చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే త్వరలో ఈ అహింస చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. టీవీ ప్రీమియర్ కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. అభిరామ్ దగ్గుబాటి, గీతికా తివారి, రజత్ బేడి, కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతాన్ని అందించారు. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై పి. కిరణ్ నిర్మించిన ఈ చిత్రం బుల్లితెర పై ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.